


www.jananinadam.com

Follow:

# జననినాదం

ప్రతి అక్షరం - సామాన్యుడి ఆయుధం

తెలుగు దినపత్రిక

**జిల్లా వారిగా విలేకర్లు కావలెను**

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ . అవినీతి పై సమరాన్ని సాగిస్తున్న **జననినాదం** తెలుగు దినపత్రికలో చేయుటకు అను భవం ఉన్న ఆసక్తి గత వారికి అవకాశం కలదు. అన్ని జిల్లా లు,డివిజన్లు, మున్సిపల్ మరియు మండలాల వారిగా విలేకరుల కావలేను, **సంప్రదించాల్సి నెంబర్**

**9550100197,9490111460**

సంపుటి: 1 సంచిక: 278 | Simultaneously published from , Asifabad, Karimnagar, Adilabad , & Hyderabad. | ఆదివారం 18-05- 2025 | ➤ పేజీలు : 8 | ➤ వెల : రూ.2.00



ముంబైలో ఇద్దరు ఐసిస్

## ఉగ్రవాదులు

# అరెస్టు

ముంబై : ముంబై విమానాశ్రయంలో ఉగ్రవాద సంస్థ ఐసిస్ స్లీపర్ సెల్‌లో భాగమైన ఇద్దరిని అదుపులోకి తీసుకన్నట్లు జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఎ) అధికారులు శనివారం తెలి పారు. 2023లో మహారాష్ట్రలోని పూణేలో ఐఈడీల తయారీ, పరీక్షలకు సంబంధించిన కేసులో వీరిద్దరూ వాంటెడ్‌గా ఉన్న అబ్దుల్లా ఫయాజ్ షేక్ అలియాస్ 'డైపర్‌వాలా' , తల్హాఖాన్‌లను అరెస్టు చేసినట్లు తెలిపారు. వీరు ఇండోనేషియా లోని జకార్తా నుండి భారత్‌కు తిరిగి వచ్చారని.. గత రాత్రి ముంబై అంతర్జాతీయ విమానాశ్రయం టెర్మినల్ 2 వద్ద ఇమ్మిగ్రేషన్ అధికారులు వారిని అరెస్టు చేసినట్లు తెలిపారు. అనంతరం ఎన్ఐఏ బృందం వారిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. ఇద్దరు నిందితులు రెండేళ్లకు పైగా పరారీలో ఉన్నారని.. వారిపై ముంబైలోని ఎన్ఐఎ ప్రత్యేక కోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్లు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు.



ఆర్థిక క్రమ శిక్షణ


## ఆడబిడ్డల

# స్వంతం

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ : దేశంలో రూ.16 లక్షల కోట్లు కార్పొరేట్ కంపెనీలకు అప్పు ఇస్తే ఎగ్గొట్టి దేశం విడిచి వెళ్లారని, కానీ ఆడబిడ్డలకు అప్పు ఇస్తే.. ఒక్క రూపాయి ఎగ్గొట్టకుండా వడ్డీతో సహా చెల్లిస్తున్నారని అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఆర్థిక క్రమశిక్షణ తమ ఆడబిడ్డల సొంతం అని అన్నారు. ఫిల్మ్ నగర్ లోని జెఆర్సీ కన్వెన్షన్ సెంటర్ లో ఇవాళ జరిగిన వి హబ్ విమెన్? యాక్సిలరేషన్ ప్రోగ్రాంలో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు. ఇప్పటికే వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని మహిళలకు అప్పగించామని అంటూ వారు సమర్ధవంతంగా నిర్వహిస్తే అవసరమైతే మరో వెయ్యి మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. దేశాన్ని గెలిపించిన శక్తి మహిళా శక్తిదని రేవంత్ ప్రశంసించారు. ఇండియా, చైనా యుద్ధం జరిగినపుడు, 1971లో పాకిస్థాన్‌తో యుద్ధం జరిగిన సమయంలో ఇందిరమ్మ మహిళా శక్తిని ప్రపంచానికి చాటారని గుర్తుచేశారు.

2వ పేజీలో...



అమెరికా సుప్రీంకోర్టుపై

## ట్రంప్

# అసహనం

2వ పేజీలో...

- వలసదారుల బహిష్కరణ కేసులో అమెరికా సుప్రీంకోర్టు తీర్పు
- చట్టవిరుద్ధంగా వచ్చినవారిని బలవంతంగా పంపలేమన్న కోర్టు
- ఇది అమెరికాకు ప్రమాదకరమైన రోజన్న ట్రంప్

వాషింగ్టన్: అమెరికా సుప్రీంకోర్టు ఇచ్చిన ఓ తీర్పుపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ వలసదారుల బహిష్కరణకు సంబంధించిన కేసులో న్యాయస్థానం వెలువరించిన ఆదేశాలను ఆయన తీవ్రంగా ఖండించారు. వెనెజులాకు చెందిన ఓ ముఠాను దేశం నుంచి బహిష్కరించేందుకు ట్రంప్ చేసిన ప్రయత్నాలకు సుప్రీంకోర్టు అడ్డుకట్ట వేయడమే ఈ ఆగ్రహానికి కారణం. ఈ మేరకు ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ఓ పోస్టు పెట్టారు.



ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన

# మంత్రి పొన్నం, మేయర్ విజయలక్ష్మి

- పంజాగుట్ట నుంచి లక్డీకాపూల్ వరకు ప్రయాణించిన మంత్రి, మేయర్
- సాధారణ ప్రయాణికుల మాదిరే టికెట్ తీసుకుని ప్రయాణం
- మహిళా ప్రయాణికులతో ఆత్మీయంగా మాట్లాడిన నేతలు

హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో ప్రజలతో నేరుగా మమేకమై, వారి అభిప్రాయాలు తెలుసుకునేందుకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వినూత్న రీతిలో ఆర్టీసీ సిటీ బస్సులో ప్రయాణించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ కూడా పాల్గొన్నారు. సాధారణ ప్రయాణికుల్లాగే టికెట్ తీసుకుని పంజాగుట్ట నుంచి లక్డీకాపూల్ వరకు వారు బస్సులో ప్రయాణించారు. ఈ ప్రయాణంలో మంత్రి పొన్నం ప్రభాకర్, ఇతర నేతలు బస్సులోని ప్రయాణికులతో, ముఖ్యంగా మహిళలతో ఆత్మీయంగా మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు అందిస్తున్న ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం గురించి ప్రస్తావించారు. ఉద్యోగాలకు వెళ్లే మహిళలు, ఇతర అవసరాల కోసం ప్రయాణించే వారు ఈ పథకం ద్వారా ఎంతో లబ్ధి పొందుతున్నారని మంత్రి గుర్తుచేశారు. ఈ పథకం వల్ల తమకు ప్రతినెలా గణనీయంగా డబ్బు ఆదా అవుతోందని, ఇది తమ కుటుంబ ఆర్థిక పరిస్థితులకు ఎంతగానో ఉపయోగపడుతోందని పలువురు మహిళలు మంత్రికి వివరించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా తమ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తోందని మంత్రి ఈ సందర్భంగా ప్రయాణికులకు తెలిపారు.

2వ పేజీలో...



ఏడు ప్రతినిధి బృందాలు..

# టీమ్ లీడర్లు వీరే..

న్యూఢిల్లీ: ఉగ్రవాదుల బండారాన్ని బయటపెట్టేందుకు, ఉగ్రకుట్రల్ని అందరికీ విశదీకరించేందుకు భారత ప్రతినిధులను విదేశాలకు మోదీ సర్కార్ పంపుతోంది. ఇందుకోసం 7 అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఆ టీమ్‌లను లీడ్ చేసే నాయకుల పేర్లను కూడా ప్రకటించింది. పాక్ ప్రేరేపిత ఉగ్రవాదంపై ప్రపంచ దేశాలకు వివరించేందుకు ఎంపీల లిస్ట్ పంపాలంటూ అన్ని పార్టీలను కేంద్రం కోరింది. అనంతరం ప్రతినిధుల బృందం జాబితాను ప్రకటించింది. మే ద్వితీయార్ధంలో ఈ టీమ్‌లు విదేశాలకు వెళ్లనున్నాయి.

2వ పేజీలో...




హైదరాబాద్ పోలీసులను చూస్తే

# గర్వంగా ఉంది

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ , : హైదరాబాద్ పోలీసులకు అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు లభించడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మాదక ద్రవ్యాల నియంత్రణలో తెలంగాణ పోలీస్ నెంబర్‌లో నిలవడం గర్వంగా ఉందన్నారు. డ్రగ్ ఫ్రీ తెలంగాణ కోసం తన కలలను సాకారం చేస్తున్న పోలీసులకు ఎప్పుడు మద్దతుగా ఉంటానని స్పష్టం చేశారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఎక్స్‌లో ముఖ్యమంత్రి రేవంత్ పోస్ట్ చేశారు.


రేవంత్ ట్వీట్ ఇదే..:వివిధ రంగాల్లో ప్రపంచానికి తెలంగాణ రోల్ మోడల్ గాఉండాలన్నది నా ఆకాంక్ష. మాదకద్రవ్యాల నియంత్రణలో 138 దేశాలతో పోటీ పడి ఈ రోజు తెలంగాణ పోలీస్ ప్రపంచంలో నెంబర్ వన్ స్థానాన్ని సాధించడం గర్వంగా ఉంది. ఈ ఘనతను సాధించిన హైదరాబాద్ నార్కొటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చీఫ్ సీవీ ఆనంద్‌కు, ఆయన బృందానికి నా ప్రత్యేక అభినందనలు. డ్రగ్స్‌ఫ్రీ తెలంగాణ కోసం నేను కంటున్న కలలను సాకారం చేయడానికి కృషి చేస్తున్న ప్రతి పోలీస్‌కు నేను మద్దతుగా ఉంటాను అంటూ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు.




- ప్రాథమిక విద్యకే లక్షలాది ఫీజులు
- ప్రైవేట్ బడుల్లో నామమాత్రపు సౌకర్యాలు
- ఫీజులు తగ్గించాలంటు తల్లిదండ్రుల వేడుకోలు
- చేష్టలుడిగి చూస్తున్న విద్యాశాఖ అధికారులు
- ప్రైవేట్ దోపిడీపై చర్యలకు వెనకాడుతున్న పాలకులు

హైదరాబాద్, : ఒక పేద వాడు నెల అంతా కష్టపడి గొడ్డు చాకిరి చేస్తే పట్టుమని 10000 దాటని సంపాదనతో ఇటు ఇల్లు గడపడమా? అటు పిల్లలను చదివించడమా అని నేడు రెండు తెలుగు రాష్ట్రాల్లోని పేద తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. ఒకనాడు 300 పెడితే ఇంటికి సరిపడా నెల గాసమంతా వచ్చేది, కానీ నేడు పెరిగిన ధరల వల్ల నెల అంతా కష్టపడి సంపాదించిన జీతంలో సగానికి పైగా ఖర్చు చేయాల్సి వస్తోంది.

## రెక్కాడితే.. డొక్కాడనోళ్ళం




## ఈ ఖరీదైన చదువు

# "కొనలేం"

2వ పేజీలో...

కరీంనగర్ మే 17: కరీంనగర్ లోని సరస్వతి శిశు మందిర్ లో ఈ విద్యా సంవత్సరం నుండి సీబీఎస్ఈ విధానాన్ని అమలు చేయడంపట్ల కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. మానవీయ విలువలను పెంపొందిస్తూ దేశ భవిష్యత్ కోసం నవ తరాన్ని తయారు చేయడంలో సరస్వతి శిశు మందిర్ ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయని కొనియాడారు. శిశు మంది ర్ లో చదువుకోవడంవల్లే తాను ఈ స్థాయికి చేరుకుని ప్రజలకు సేవ చేయగలుగుతున్నానని చెప్పారు. ఈరోజు ఉదయం కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ లోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడి యం ఉన్నత పాఠశాలను సందర్శిం చారు. ఈ సందర్భంగా శిశు మంది ర్ నూతన భవన నిర్మాణ పనులను పరిశీలించారు. తరగతి గదులను సందర్శించారు. భవన నిర్మాణ పనుల వివరాలను అడిగి తెలుసుకోవడంతో పాటు పనుల పురోగతిపట్ల సంతోషం వ్యక్తం చేశారు.



శిశు మందిర్ లో సీబీఎస్ఈ

# అమలు భేష్

- నూతన భవన నిర్మాణ పనులు పురోగతి అభినందనీయం
- పూర్వ విద్యార్థులూ, దాతలారా శిశుమందిర్ కు సహకరించండి
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- కరీంనగర్ శ్రీ సరస్వతి శిశు మందిర్ ను సందర్శించిన కేంద్ర మంత్రి

2వ పేజీలో...

# ఈ ఖరీదైన చదువు "కొనలేం"



మొదటిపేజీ తరువాయి...

ప్రభుత్వాలు సర్కారు విద్యను నిర్లక్ష్యం చేయడంతో ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయింది. వారు ఆడిందే ఆట, పాడిందే పాటగా తయారైంది. ప్రాథమిక విద్యకి లక్షలాది రూపాయల ఫీజులను తల్లిదండ్రుల నుండి ముక్కు పిండి వసూలు చేస్తుండడం నేడు తెలుగు రాష్ట్రాల్లో కనబడుతోంది. ఒక పూట ఉపవాసం ఉన్నా పర్వాలేదు కానీ, తమ పిల్లలను ప్రయోజకు లను చేయాలనే ఆకాంక్షలతో తల్లిదండ్రులు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ప్రైవేట్ బడులకే పంపిస్తున్నారు. దీన్నే ఆసరాగా చేసుకున్న ప్రైవేట్ పాఠశాలలు కనీస తరగతి గదులు,మరుగుదొడ్లు, ఆట స్థలాలు ఇలా కనీస సౌకర్యాలు కల్పించకుండా, అర్హత గల స్టాఫ్ ను నియమించుకోకుండా నిబంధనలకు విరుద్ధంగా లక్షలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారు. ఇదేమిటని అక్కడక్కడ తల్లిదండ్రులు నిలదీస్తున్న ప్పటికీ వారిని తేలికగా తీసుకుంటూ వారి వ్యాపారాలను మూడు పువ్వులు ఆరు కాయలుగా అభివృద్ధి చేసుకుంటున్నారు. విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాలు అక్కడక్కడ వీరి అనారోగ్యకర పోకడలకు అడ్డు కళ్లెం వేయడానికి ప్రయత్నాలు చేస్తున్న వారినీ మచ్చిక చేసుకుని వారి అక్రమ సామ్రాజ్యాన్ని కొనసాగిస్తున్నారు. అక్కడక్కడ కొన్ని విద్యార్థి, ప్రజా సంఘాలు సైతం ప్రైవేట్ యాజమాన్యాలపై రాజీలేని ఉద్యమాలు కొనసాగిస్తున్నారు. ఇలా గట్టిగా ఉద్యమిస్తున్న ప్రాంతాల్లో, విద్యాశాఖ అధికారులు ప్రైవేట్ యాజమాన్యాలకు దాసోహం అంటున్నారు. దీంతో అక్రమార్కులపై చర్యలు తీసుకోవలసిన సంబంధిత అధికారులే చేష్టలుగి అస్త్ర సన్యాసం చేస్తే మా గోడు చెప్పుకునేది ఎవరికని తెలుగు రాష్ట్రాల్లోని నిరుపేద తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రవేట్ స్కూల్ యాజమాన్యాల దోపిడి బహిరంగ రహస్యమే అని చెప్పవచ్చు. ఈ బహిరంగ దోపిడికి ప్రతిఫలంగా, ప్రతి ఏటా వందల కోట్ల రూపాయలు వారి జేబులు నింపుకుంటు న్నారనిచెప్పవచ్చు. ఈ తతంగమంతాఅధికారంలో ఉన్న అన్ని ప్రభు త్వాలకు తెలిసినప్పటికీ , ప్రభుత్వాలు సైతం వారిని ఏమి చేయలేక చేష్టలుడిగి చూస్తుందని చెప్పవచ్చు. ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాల్లోని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లు ప్రైవేట్ స్కూల్స్ యాజమాన్యాలు ఇష్టానుసారంగా, వారికి చిత్తం వచ్చినట్లుగా ఫీజుల పట్టికలను తయారు చేయించుకోకుండా, ప్రభుత్వ అధికారులతో ఒక కమిటీని వేసి ఫీజులను నిర్వహించాలని రెండు తెలుగు రాష్ట్రాల విద్యార్థిని, విద్యార్థులు తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# అమెరికా సుప్రీంకోర్టుపై ట్రంప్ అసహనం

మొదటిపేజీ తరువాయి...

"చట్టవిరుద్ధంగా మన దేశంలోకి ప్రవేశించిన వారిని బలవంతంగా వెనక్కి పంపేందుకు అనుమతించబోమని సుప్రీంకోర్టు తాజాగా తీర్పు ఇచ్చింది" అని ట్రంప్ తన పోస్టులో పేర్కొన్నారు. "అలాంటి వారిలో చాలామంది హంతకులు, మాదకద్రవ్యాల వ్యాపారులు, ఇతర నేరస్థులు ఉన్నారు. సుప్రీంకోర్టు తీర్పు వల్ల వారిని చట్టబద్ధంగా దేశం నుంచి పంపించడానికి ఏళ్ల సమయం పడుతుంది. ఈలోగా వారు దేశంలో మరెన్నో నేరాలకు పాల్పడే అవకాశం ఉంది" అని ట్రంప్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితి అమెరికన్లకు తీవ్ర హాని కలిగిస్తుందని, కోర్టు తీర్పు మరింత మంది నేరగాళ్లు దేశంలోకి అక్రమంగా రావడానికి ప్రోత్సాహం అందించినట్లే అవుతుందని ట్రంప్ వ్యాఖ్యానించారు. "వారు ఇక్కడికి వచ్చి విధ్వంసం సృష్టిస్తారు. మాజీ అధ్యక్షుడు జో బైడెన్ హయాంలో లక్షలాది మంది క్రిమినల్స్ అక్రమంగా దేశంలోకి ప్రవేశించారు. అలాంటి వారిని బయటకు పంపించడానికి ఇప్పుడు మనం సుదీర్ఘమైన చట్టపరమైన ప్రక్రియను అనుసరించాల్సి వస్తోంది. ఇది అమెరికాకు అత్యంత చెడ్డ, ప్రమాదకరమైన రోజు" అని ట్రంప్ తన పోస్టులో ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే, 1798 నాటి 'ఏలియన్ ఎనిమీస్ యాక్ట్'ను ఉపయోగించి అమెరికాలో ఉంటున్న వెనెజులాకు చెందిన ఓ ముఠాను బహిష్కరించాలని ట్రంప్ గతంలో ప్రయత్నించారు. అయితే, ట్రంప్ చర్యలకు సుప్రీంకోర్టు అడ్డుకట్ట వేసింది. బహిష్కరణకు గురైనవారు దానిని చట్టబద్ధంగా సవాలు చేసేందుకు వారికి తగినంత సమయం ఇవ్వాలని న్యాయస్థానం తన తీర్పులో స్పష్టం చేసింది. ఈ తీర్పుపైనే ట్రంప్ తాజాగా తీవ్రంగా స్పందించారు.

# శిశు మందిర్ లో సీబీఎస్ఈ అమలు భేష్



ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ ఈ స్కూల్ భవిష్యత్ తరాలకు, విద్యా ప్రగతికి నూతన దిశగా మార్గనిర్దేశం చేస్తుందన్న విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ విద్యా సంవత్సరం నుండి సి.బి.ఎస్.ఈ ప్రారంభించడం సంతోషదాయకమని పేర్కొన్నారు. "శిశుమందిరాలు సమాజ పరిరక్షణలో, మానవీయ విలువల పెంపొందింపులో, దేశ భవిష్యత్ కోసం విలువైన కొత్త తరాన్ని తయారు చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషిస్తున్నాయి. నేను ఈ స్థాయిలో ఈ దేశానికి సేవ చేసే స్థాయికి చేరుకోవడానికి శిశుమందిర్ విద్యే పునాదిగా నిలిచింది. శిశుమందిర్ లో చదువుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను," అని తెలిపారు. శ్రీ సరస్వతి శిశు మందిర్ నూతన భవన నిర్మాణానికి తన

మొదటిపేజీ తరువాయి...

వంతుగా ఆర్థిక సహాయ సహకారాలు తప్పకుండా అందిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తు కోసం తాను ఎల్లప్పుడూ తోడుగా ఉంటానని భరోసా ఇచ్చారు. అట్లాగే శిశు మందిర్ పూర్వ విద్యార్థులంతా శిశు మందిర్ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని, తగిన ఆర్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. వీరితోపాటు తరగతి గదిలోనే దేశ భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందనే విశ్వసించే జాతీయవాదులు, దాతలందరూ సరస్వతి శిశు మందిర్ కు ఆర్థికంగా సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాధవరం కాంతారావు, అజితేష్ (బిల్డర్), ఇంజినీర్ రాఘవ కృష్ణ, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, పాఠశాల కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, పాక సత్యనారాయణ, గోనె భూమయ్య, దావులూరి మురళీధర్, గట్టు శ్రీనివాస్, గుగ్గిలపు రమేష్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, సీఏ నిరంజనాచారి, పులాల శ్యామ్, మూల ప్రభాకర్ రెడ్డి ఆచార్యుల బృందం ఈ కార్యక్రమానికి హాజరై విలువైన సూచనలు చేశారని పాఠశాల ప్రిన్సిపాల్ సముద్రాల రాజమౌళి తెలిపారు.

# డమ్మీ విమానంతో పాక్‌ను ఫూల్ చేసిన భారత్.. కీలక ఎయిర్‌బేస్‌లు ధ్వంసం




న్యూఢిల్లీ: పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' సైనిక దాడుల్లో భారత్ ఎంతో వ్యూహాత్మకంగా వ్యవహరించింది. మే 7న 9 ఉగ్రవాద స్థావరాల ధ్వంసంతో సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెంచుతున్న పాకిస్థాన్‌కు గట్టిగా గుణపాఠం చెప్పేందుకు కీలక ప్లాన్ అమలు చేసింది. మే 10న తెల్లవారుజామున 2 గంటల సమయంలో పాక్‌ను ఫూల్ చేసేందుకు మానవ రహిత డమ్మీ విమానాన్ని ఆ దేశ గగనతలంలోకి భారత్ పంపింది. కాగా, భారత్ వైమానిక దాడులకు పాల్పడుతున్నట్లు పాకిస్థాన్ సైన్యం భ్రమపడింది. కీలకమైన12 ఎయిర్‌బేస్‌లో మోహరించిన రాడార్లు, చైనా తయారీ వైమానిక రక్షణ వ్యవస్థలైన హెచ్‌క్యూ-9 క్షిపణి వ్యవస్థలను పాక్ యాక్టివేట్ చేసింది. దీంతో వీటి ఉనికిని ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ గుర్తించింది. చైనా వైమానిక రక్షణ వ్యవస్థలను జామ్ చేసింది. ఆ వెంటనే పాక్ వైమానిక స్థావరాలపై దాడులు చేసింది. లాంగ్ రేంజ్ క్షిపణులతో పాక్ ఎయిర్‌బేస్‌ల్లోని రాడార్లను ధ్వంసం చేసింది. కీలక వైమానిక స్థావరాలతో పాటు రన్‌వేలు, ఇతర మౌలిక సదుపాయాలను భారత్ నాశనం చేసింది. మరోవైపు మే 10న తెల్లవారుజామున ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ చేపట్టిన కీలక దాడుల్లో సుమారు 15 బ్రహ్మోస్ క్షిపణులతోపాటు స్కాల్ప్, రాంపేజ్, క్రిస్టల్ మేజ్ క్షిపణులను భారత్ ప్రయోగించింది. దీంతో కీలకమైన 11 పాక్ ఎయిర్‌బేస్‌లు ధ్వంసమయ్యాయి. ఎయిర్‌స్ట్రిప్‌లు, హ్యాంగర్లు, కమ్యూనికేషన్ మౌలిక సదుపాయాలు, సింధ్‌లోని వైమానిక ముందస్తు హెచ్చరిక విమానం, అక్కడ మోహరించిన లాంగ్ రేంజ్ డ్రోన్లు నాశనమయ్యాయి. కాగా, భారత్‌పై దాడులకు కీలకమైన 11 ఎయిర్‌బేస్‌లకు భారీ నష్టం కలుగడంతో పాకిస్థాన్ కాళ్లబేరానికి వచ్చింది. పాక్ డీజీఎంవో అకస్మాత్తుగా సీజ్ ఫైర్ కోసం భారత్ డీజీఎంవోను అభ్యర్థించారు. భారత్ కూడా అంగీకరించడంతో మే 10 సాయంత్రం 5 గంటల నుంచి ఇరు దేశాల మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వచ్చింది. 'ఆపరేషన్ సిందూర్'ను మలుపుతిప్పిన ఈ కీలక సైనిక పరిణామం గురించి భారత వైమానిక అధికారులు వెల్లడించినట్లు ఏఎన్ఐ పేర్కొంది.

## ఆర్టీసీ బస్సులో ప్రయాణించిన మంత్రి పొన్నం, మేయర్ విజయలక్ష్మి

మొదటిపేజీ తరువాయి...

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ప్రజలకు మరింత చేరువయ్యేలా కృషి చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ. 500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలు విజయవంతంగా అమలవుతున్నాయ ని వివరించారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసి, కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలన్నదే తమ ప్రభు త్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. నగర రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు ఇటీవలే పెద్ద సంఖ్యలో కొత్త ఆర్టీసీ బస్సులను ప్రవేశపెట్టామని, ప్రయాణికులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుం డా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి హామీ ఇచ్చారు.

# 2017 నాటి కేసు.. మంత్రి శ్రీధర్ బాబుపై కేసు కొట్టివేత

**-కాళేశ్వరం భూ సేకరణ వివాదం కేసులో మంత్రి శ్రీధర్‌బాబుకు ఊరట**
**-శ్రీధర్‌బాబు సహా 13 మందిపై నమోదైన కేసును కొట్టివేసిన నాంపల్లి కోర్టు**
**-2017లో కాంగ్రెస్ నేతలపై కేసు నమోదు చేసిన గత ప్రభుత్వం**
**-న్యాయమే గెలిచిందని, ఇది రైతుల విజయమని శ్రీధర్‌బాబు వ్యాఖ్య**



మంథని ప్రతినిధి, మే 17: తెలంగాణ రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబుకు కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించిన వివాదంలో నాంపల్లి కోర్టులో ఊరట లభించింది. ఆయనతో పాటు మరో 12 మంది కాంగ్రెస్ నాయకులపై 2017లో నమోదైన కేసును న్యాయస్థానం కొట్టివేసింది. ఈ తీర్పు వెలువడిన అనంతరం మంత్రి శ్రీధర్‌బాబు మీడియాతో మాట్లాడుతూ, ఇది రైతుల విజయమని, చివరికి న్యాయమే గెలిచిందని సంతోషం వ్యక్తం చేశారు. 2017లో కాళేశ్వరం ప్రాజెక్టు కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో భూసేకరణపై ప్రజా విచారణ జరుగుతున్న సమయంలో భూములు కోల్పోతున్న రైతుల పక్షాన తాము నిలిచామని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తుచేశారు. "రైతుల హక్కులను కాపాడాలని, వారికి న్యాయం చేయాలని వినతిపత్రం ఇచ్చేందుకు వెళితే, అప్పటి ప్రభుత్వం అధికారాన్ని అడ్డుపెట్టుకుని మాపై వివిధ సెక్షన్ల కింద కేసులు బనాయించింది" అని ఆయన వివరించారు. దాదాపు ఎనిమిదేళ్లపాటు ఈ కేసు విచారణ కొనసాగిందని, తాజాగా నాంపల్లి కోర్టు ఈ కేసును కొట్టివేయడం సంతోషకరమని శ్రీధర్‌బాబు తెలిపారు. "ఇది ప్రజా విజయం, రైతుల విజయం. పేద రైతుల ఆవేదనను న్యాయస్థానం ఆలకించింది. నాడు అధికారంచేతిలో ఉందని మాపై అక్రమంగా కేసులు పెట్టారు, పోలీసు వ్యవస్థను దుర్వినియోగం చేశారు" అని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం ప్రజాస్వామ్యం ఉందని, తాము చట్టాలను గౌరవిస్తూ ముందుకు సాగుతున్నామని మంత్రి స్పష్టం చేశారు. "మాకు అధికారం ఉందని ఎక్కడా దాన్ని దుర్వినియోగం చేయడం లేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు నాణ్యత కూడా సరిగా లేదు. దానిపై విచారణ జరుగుతోంది. తప్పు చేసిన వారు ఎవరైనా సరే, చట్ట ప్రకారం శిక్ష అనుభవించాల్సిందే" అని శ్రీధర్‌బాబు వ్యాఖ్యానించారు.

# ఆర్థిక క్రమ శిక్షణ ఆడబిడ్డల స్వంతం

మొదటిపేజీ తరువాయి...

మహిళా శక్తిని కాంగ్రెస్ ఎప్పుడూ తక్కువ అంచనా వేయలేదని చెప్పారు. మహిళా శక్తి దేశానికి అండ అని నిరూపించిన ఘనత కాంగ్రెస్‌దని ఉద్ఘాటించారు రేవంత్ రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తికి చేయూతనిచ్చే చాలా కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో తమ ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించి మహిళలకు ఏఐసీసీ అగ్రనేత సోనియాగాంధీ నజరానా అందించారని గుర్తుచేశారు. మహాలక్ష్మి పథకంతో ఆర్టీసీ లాభాల బాటలో నడుస్తోందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల నిర్వహణను అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో ఆడబిడ్డలకు అప్పగించామని సీఎం తెలిపారు. ఇక స్వయం సహాయక సంఘాల మహిళలు ఉత్పత్తి చేసిన వాటినే రాష్ట్రానికి వచ్చే అతిథులకు బహుమతులుగా అందిస్తున్నామని గుర్తు చేశారు. ఆడబిడ్డలను ప్రోత్సహించడమే తమ ప్రభుత్వ విధానమన్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న మహిళలను స్వయం సహాయక సంఘాల్లో చేర్చేందుకు ప్రత్యేక డ్రైవ్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యం'అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.




దేశానికి మహిళలు ఆదర్శం: 'విద్యార్థుల యునిఫార్మ్ కుట్టుపనిని మహిళా సంఘాలకు అప్పగించి వారికి భరోసా కల్పించామని పేర్కొన్నారు రేవంత్ రెడ్డి. వ్యాపారంలో మహిళలను ప్రోత్సహిస్తున్నామని పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వ్యాపారాలు వారికే అప్పగిస్తున్నామన్నారు.. అదానీ, అంబానీలకు పరిమితమైన వ్యాపారాలను మహిళలు చేసేలా ప్రోత్సహిస్తున్నామని పేర్కొన్నారు. శిల్పారామంలో స్వయం సహాయక సంఘాల ఉత్పత్తుల ప్రదర్శనకు స్టాల్స్‌ను కేటాయించామని వెల్లడించారు.. ఆడబిడ్డలు ఆత్మగౌరవంతో నిలబడినప్పుడే రాష్ట్రం ఆర్థికంగా పురోగతి సాధిస్తుందని తాను నమ్ముతున్నానని అన్నారు.

# కేంద్రం మార్గదర్శకాల మేరకే.. ఆ తీర్పు : సుప్రీంకోర్టు



న్యూఢిల్లీ : తమిళనాడు అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను ఆమోదించకుండా గవర్నర్, రాష్ట్రపతి తొక్కిపెట్టడంపై సుప్రీంకోర్టు ఏప్రిల్ 8న సంచలనాత్మక తీర్పునిచ్చింది. గవర్నర్ పరిశీలనకు పంపిన బిల్లులను మూడు నెలల్లోగా రాష్ట్రపతి ఆమోదించాలని సుప్రీంకోర్టు తీర్పునిచ్చింది. ఈ తీర్పుపై రాష్ట్రపతి అభ్యంతరం వ్యక్తం చేశారు. తాజాగా రాష్ట్రపతికే గడువు విధించవచ్చా అంటూ సుప్రీంకోర్టుకే పలు ప్రశ్నల్ని సంధించారు. అయితే బిల్లులకు సంబంధించి రాష్ట్రపతికి కాలపరిమితి విధిస్తూ ఇచ్చిన తీర్పు.. గతంలో కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారమే ఇవ్వడం జరిగిందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.కాగా, 2016లో రాష్ట్రపతికి మూడు నెలల కాలపరిమితిని నిర్ణయిస్తూ జారీ చేసిన రెండు ఆఫీస్ మెమోరాండమ్ (ఓఎం)ల ద్వారా హోం మంత్రిత్వశాఖ (ఎంహెచ్ఏ) జారీ చేసిన మార్గదర్శకాల మేరకే%‌% అసెంబ్లీ ఆమోదించిన బిల్లులను రాష్ట్రపతి మూడు నెలల్లోగా ఆమోదించాలనే గడువు విధిస్తూ ఏప్రిల్ 8, 2025వ తేదీన తీర్పు ఇవ్వడం జరిగిందని సుప్రీంకోర్టు పేర్కొంది. మార్గదర్శకాల్లో హోంశాఖ నిర్దేశించిన కాలపరిమితి సముచితమైనదని మేము భావించాము. గవర్నర్ పరిశీలన కోసం రిజర్వ్ చేయబడిన బిల్లులపై కూడా ఆవిధమైన మార్గదర్శకాలను పాటించాలని, రాష్ట్రపతి కూడా మూడు నెల్లోగా బిల్లులపై నిర్ణయం తీసుకోవాలని నిర్దేశించినట్లు సుప్రీంకోర్టు తీర్పుని పరిశీలించిన జస్టిస్ జె.బి పార్దీవాలా పేర్కొన్నారు.ఆర్టికల్ 201 కింద గవర్నర్లు రాష్ట్రపతికి చేసిన సూచనలను పరిష్కరించడంలో సత్వరమే చర్యలు తీసుకోవాలని గతంలో సర్కారియా, పూంచి కమిషన్లు చేసిన సిఫార్సులు, కేంద్ర ప్రభుత్వం రూపొందించిన మార్గదర్శకాలు కూడా సమిష్టిగా పిలుపునిచ్చాయి. ఫిబ్రవరి 4, 2016న జారీ చేసిన మొదటి ఆఫీస్ మెమోరాండమ్‌ని పరిశీలిస్తే.. స్పష్టమైన మార్గదర్శకాలు ఉన్నప్పటికీ బిల్లులపై తుది నిర్ణయం తీసుకోవడంపై జరిగిన అనవసర జాప్యాన్ని హైలైట్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వాల నుండి బిల్లులు అందించిన తర్వాత వాటిని ఖరారు చేయడానికి గరిష్టంగా మూడు నెలల కాలపరిమితిని ఖచ్చితంగా పాటించాలి అని మెమోరాండమ్ పేర్కొంది. గవర్నర్ రాష్ట్రపతికి సూచన చేసిన తర్వాత జరిగే ప్రక్రియను పైన పేర్కొన్న మెమోరాండం సూచిస్తుందని.. దీని ప్రకారమే రాష్ట్రపతికి బిల్లులపై టైమ్ విధిస్తూ తీర్పును వెలువరించినట్లు సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. బిల్లులకు సంబంధించిన ప్రక్రియను పరిశీలిస్తే.. మొదటగా నోడల్ మంత్రిత్వశాఖ రాష్ట్ర బిల్లులో ఉన్న ముఖ్యమైన అంశాలను కేంద్రంలోని తగిన మంత్రిత్వశాఖకు హోంమంత్రిత్వశాఖ నివేదిస్తుందని కోర్టు వివరించింది. బిల్లులకు సంబంధించిన భాష, ముసాయిదా లేదా రాజ్యాంగ చెల్లుబాటుకు సంబంధించిన సమస్యలను కేంద్ర న్యాయమంత్రిత్వశాఖకు సూచిస్తారు. సమస్యలపై ఆయా మంత్రిత్వశాఖలు 15 రోజుల్లోపు హోంమంత్రిత్వశాఖకు తిరిగి నివేదించాలి. ఒకవేళ హోంమంత్రిత్వశాఖకు నివేదిక ఆలస్యమైతే.. దానికి కారణాలను కూడా స్పష్టంగా పేర్కొనాలి. బిల్లులపై రాష్ట్రానికి గరిష్టంగా ఒక నెల మాత్రమే గడువు ఉంటుంది. ఆర్డినెన్స్‌లకు సంబంధించి మూడు వారాలు.. బిల్లులపై మూడు నెలల కాలపరిమితిని నిర్దేశించినట్లు ఆఫీస్ మెమోరాండమ్‌లో స్పష్టంగా ఉన్నట్లు జస్టిస్ పార్దీవాలా తెలిపారు. అలాగే రాష్ట్ర బిల్లులకు సంబంధించిన ముఖ్యమైన అంశాలకు సంబంధించి మంత్రిత్వశాఖ లేవనెత్తిన అభ్యంతరాలను, అభిప్రాయాలను%‌% లేదా మరిన్ని వివరాల కోసం సంబంధిత రాష్ట్ర ప్రభుత్వంతో పంచుకోవాలని అదేరోజున (ఫిబ్రవరి 4 2016) జారీ చేసిన రెండవ ఓఎం కూడా పేర్కొంది. బిల్లులపై సంబంధిత మంత్రిత్వశాఖ విధించిన ఒక నెల గడువుకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలి. లేకపోతే ఆ బిల్లుకు సంబంధించి కేంద్రం తీసుకునే నిర్ణయం వల్ల రాష్ట్రంపై ప్రభావం పడే అవకాశం ఉందని కోర్టు పేర్కొంది. ఈ రెండు మెమోరాండమ్‌లు కూడా ఆర్టికల్ 201 కింద సమయపాలన విధించాలనేదే స్పష్టం చేస్తుంది. వీటి ప్రకారమే సుప్రీంకోర్టు తీర్పునివ్వడం జరిగిందని జస్టిస్ పార్దీవాలా వివరించారు.

## ఏడు ప్రతినిధి బృందాలు..

మొదటిపేజీ తరువాయి...

పహల్గాం ఉగ్రదాడికి ప్రతిగా భారత్ ఆపరేషన్ సిందూర్ చేపట్టిన క్రమంలో ఈ తాజా పరిణామం చోటుచేసుకుంది. కాగా, కేంద్రం ప్రకటించిన ఏడు ప్రతినిధుల బృందాలకు ఏడుగురు పార్లమెంట్ సభ్యులు సారథ్యం వహించనున్నారు. కాంగ్రెస్ నుంచి శశిథరూర్, బీజేపీ నుంచి రవిశంకర్ ప్రసాద్, జేడీయూ నుంచి సంజయ్ కుమార్ ఝా, బీజేపీ నుంచి బైజయంత్ పాండా, డీఎంకే నుంచి కనిమొళి, ఎన్సీపీ నుంచి సుప్రియా సూలే, శివసేన నుంచి శ్రీకాంత్ ఏక్‌నాథ్ షిండే పేర్లను ప్రకటించారు. అమెరికా ప్రతినిధి బృందానికి శశిథరూర్, రష్యా ప్రతినిధి బృందానికి కనిమొళి, ఆఫ్రికా ప్రతినిధి బృందానికి శ్రీకాంత్ షిండే, గల్ఫ్ దేశాలకు రవి శంకర్ ప్రసాద్ నేతృత్వం వహిస్తారు. అమెరికా ప్రతినిధి బృందానికి శశిథరూర్ నాయకత్వం వహించనుండగా, టీమ్‌లో శాంభవి చౌదరి, సర్ఫరాజ్ అహ్మద్, సుదీప్ బందోపాధ్యాయ్, హరీష్ బాలయోగి, శశాంక్ మణి ప్రతిపాఠి, భువనేశ్వర్ కలిత, మిలంద్ దేవర ఉన్నారు. వీరితోపాటు అమెరికాకు మాజీ రాయబారి రణ్‌జిత్ సింగ్ సంధు, ఐఓఆర్ డెర్కటర్ వరుణ్ జెఫ్ కూడా ఉన్నారు. ఏడు ప్రతినిధి బృందాలలో నాలుగింటికి అధికార ఎన్డీయే, మూడింటికి విపక్ష ఇండియా కూటమి సారథ్యం వహించనున్నాయి. ఒక్కో డెలిగేషన్ సుమారు ఐదు దేశాల్లో పర్యటిస్తుందని, ప్రతి టీమ్‌తోనూ పలువురు ప్రముఖ దౌత్యవేత్తలు ఉంటారని విశ్వసనీయ వర్గాలు తెలిపాయి.

# అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలి


## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి17:** జిల్లాలోని లక్షెట్టిపేటలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల-జూనియర్ కళాశాల లలో మౌళిక సదుపాయాలు సమకూర్చేందుకు అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావుతో కలిసి జిల్లా ఇంటర్మీడియట్, విద్యాశాఖల అధికారులు, సంబంధిత ప్రిన్సిపాళ్ళతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేస్తూ జిల్లాలోని లక్షెట్టిపేట మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల-జూనియర్ కళాశాల లలో విద్యార్థులకు అవసరమైన మేరకు సదుపాయాలు కల్పించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని తెలిపారు. విద్యార్థులకు సకల సౌకర్యాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం నూతన భవన నిర్మాణం చేపట్టి ఫర్నీచర్, ల్యాబ్ పరికరాలు, భోధన సామాగ్రి ఇతర అన్ని సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటుందని, ఇందులో భాగంగా అవసరాలకు అనుగుణంగా ప్రతిపాదనలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పాత భవనంలో కొనసాగుతున్న ప్రభుత్వ పాఠశాలలో 126 మంది, జూనియర్ కళాశాలలో 320 మంది విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారని, వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. ఉపాధ్యాయులు, అధ్యాపకులు చిత్తశుద్ధితో పని చేయాలని, విద్యార్థులకు గుణాత్మక విద్య అందించాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు, ఫర్నీచర్ సంబంధిత సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాండాల సారం.. కళ్ళకు కట్టు రామాయణం..!

- ఏడు కాండాలు తట్టి చూస్తే.. తన్మయత్వంతో తరించి పోవడమే
- ఆ అద్భుత, అమలత క్షణాలు మరికొన్ని గంటల్లోనే దర్శనమిచ్చే అవకాశం
- ఏకబిగిన కంఠాలు.. అతి తక్కువ సమయంలో శ్రీ మద్రాయణ రామాయణ యాగం
- వివిధ రూపాల్లో పంచ యాజ్ఞానిక హోమ గుండాల ఏర్పాటు
- ఈ పుణ్య హవనం మరో జన్మాంతం మరువలేని మధుర జ్ఞాపకమే



**జననినాదం,మంచిర్యాల ప్రతినిధి 17:** మంచిర్యాల జిల్లా మందమర్రి పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయం ఇప్పుడు ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రంగా మారుమోగుతోంది. ఎక్కడా విన్న.. శ్రీ మద్రాయణ రామాయణ యాగం.. మహోన్నత శ్రీ పంచముఖి ఆంజనేయ స్వామి ఆలయ ఉత్సవాలు, వేడుకల మాటే వినిపిస్తోంది. ఇక్కడి ఆంజనేయ స్వామి ఆలయం స్థాపించి ఇరవై ఐదేళ్ల రజతోత్సవ మహోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. శ్రీ రామాయణ యాగం నిర్వహణ సందర్భంగా ఏడు కాండాల సారం భక్త జనులకు రామాయణ ప్రాముఖ్యతను కళ్ళకు కట్టనుంది. రామాయణంలోని ఏడు కాండాలు.. 24 వేల శ్లోకాలు.. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య పారాయణం కానున్నాయి. ఈ మహా ఘట్టాన్ని జరిపించడానికి వందకు పైగా వేద పండితులు, యజ్ఞికులు పంచముఖి ప్రాంగణానికి విచ్చేయనున్నారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణలో.. ఈ యజ్ఞాన్ని నిర్వహించే మధురానుభూతి మరో జీవితాంతం మరువలేని మధుర జ్ఞాపకమే కానుంది...

**1). బాలకాండ:**
రామాయణంలో తొట్ట తొలుత చెప్పుకునేది బాలకాండ. వాల్మీకి రామాయణంలోని మొదటి భాగాన్ని ఇది ప్రస్ఫుటం చేస్తుంది. ముఖ్యంగా శ్రీ రాముని బాల్యం.. గొప్పతనంతో పాటు గుణగణాలను ప్రస్తుతించే మహా కాండం.శ్రీ రాముని ఖ్యాతిని అభివర్ణించడంతో పాటు భారతీయ సంస్కృతి, ఆలోచనలను ప్రభావితం చేసే కాండం. ఈ కాండంలోనే విశ్వామిత్రుడు...రామలక్ష్మణుల కథను ఇందులో వివరించడం జరుగుతుంది.

**2). అయోధ్య కాండ:** రామాయణంలో అతి పెద్ద కావ్యం అయోధ్య కాండ. ఒకవిధంగా శ్రీ మద్ రామాయణానికి అయోధ్య కాండ హృదయంగా అభివర్ణిస్తారు. శ్రీ రామున్ని రాజుగా తెలియ జెప్పడంతో పాటు పట్టాభిషేకం ఘట్టాన్ని ఆవిష్కరించే కాండం. అంతే కాకుండా అడవిలో వనవాసం ప్రారంభాన్ని ప్రస్ఫుటిస్తుంది. సీత, శ్రీ రాముడు, లక్ష్మణుడు, దశరథుడు, కౌసల్య, సుమిత్రుడు ఎదుర్కొన్న ఇబ్బందులను కళ్ళకు కట్టే కాండం అయోధ్య కాండ. ధర్మానికి సంబంధించిన కష్టాలను కూలంకషంగా ఈ కాండం వివరిస్తుంది.

**3).అరణ్య కాండ:** శ్రీ రామునితో పాటు సీతాదేవి అడవిలో గడపిన అనుభవాలను విశదీకరించేది అరణ్య కాండ. సీతాదేవి.. రావణుడికి పరాకుమార్ని చేసినట్లుగా తేటతెల్లం చేసే సుందర కావ్యం ఇది. అదేవిధంగా అడవిలో రాముడు, లక్ష్మణుడు రాక్షసులను సంహరించిన విధానాన్ని వివరించే కాండం ఇది. మునుల సందర్శన వారిని కలుసుకున్న విధానాన్ని కళ్ళకు కట్టే అపురూప దృశ్య కాండం అరణ్య కాండ.

**4). సుందరకాండ:** రామాయణంలో అతి ముఖ్యమైన భాగం ఇది. హనుమంతుడి ప్రాముఖ్యతను వివరించే కాండం.హనుమాన్ సాహసాలు, నిస్వార్థతను వెల్లడించే కావ్యం. రాముడి పట్ల హనుమంతుడికి ఉన్న భక్తి ప్రపత్తులకు ప్రతీక ఈ కాండం. తలపెట్టిన కార్యాలు, కష్టాలు తీరుతాయని ప్రబోధించే దృశ్య కాండం. హనుమంతుడి ప్రధాన పాత్రను తేటతెల్లం చేయడంతో పాటు లౌకిక కోర్కెలు విజయవంతం అవుతాయని ప్రబోధించే కాండం. అంతే కాకుండా గ్రహాల దుష్పరిణామాలు, దుష్ప్రభావాలను తొలగించేదిగా ఈ కాండాన్ని ఉదహరిస్తారు. శని,రాహు, కేతువు, కుజుడి ప్రభావాల నుండి ఉపశమనం కలిగించే కాండంగా..దీనిని గూర్చి చెబుతారు.




# రక్తపోటు పై అవగాహన కార్యక్రమము



కమాన్ పూర్‌మే 17: ప్రపంచ రక్తపోటు దినోత్సవం పురస్కరించుకొని సింగరేణి సంస్థ 8వ కాలనీ లో గల ఆర్జీ2 ఏరియా సెక్టార్ 3 డిస్పెంసరి నందు అవగాహన కార్యక్రమము నిర్వహించారు. మెడికల్ సూపరింటెండెంట్ డా.మహిపాల్ పవర్ పాయింట్ ప్రజెంటే షన్ ద్వారా ఉద్యోగులకు వారి కుటుంబ సభ్యులకు రక్తపోటు రావడాని కి గల కారణాలు అలాగే నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. సింగరేణి సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులందరూ విరివిగా వైద్య పరీక్షలు చేయించుకొని వ్యాధి నిర్ధారణ అయిన తర్వాత సంబంధిత మందులను వేసుకోవాలని, నిత్య వ్యాయామం చేయడం,ఉప్పు సేవనా న్ని తగ్గించడం, ధూమపానం,మద్యపానం మానేయడం, ఆహారంలో కూరగాయలు, పండ్లు ఎక్కువగా తీసుకోవడం, క్రమంగా నిద్ర పోవడం, మానసిక ఒత్తిడిని తగ్గించడం అలాగే ప్రతిరోజు ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు 30 నిమిషాలు వ్యాయామం చేయడం, పోషక విలువలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవడం, ధూమపానం మరియు మద్యపానం మానివేయడం వంటివి చేయాలని సూచించారు. ఈ సంవత్సరం 2025 నేపద్యం: రక్తపోటును ఖచ్చితంగా కొల వండి. నియంత్రించండి, ఎక్కువ కాలం జీవించండి. ముఖ్య అతిధిగా హాజరైన డిజియం పర్సనల్, అధికార ప్రతినిధి ఎస్ అనిల్ కుమార్ గారు సింగరేణి వైద్యఆరోగ్య శాఖరూపొందించిన కరపత్రాన్ని విడుదల చేసి అందరికీఅందించారు. ఇంకాఈ కార్యక్రమంలో ఏరియా సెక్యూ రిటి అధికారి షరీఫ్ మహమ్మద్, డా. చంద్ర శేఖర్, డా. ఆదినారా యణ మరియు పార మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మికతతో మానసిక సాంత్వన

## జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్



**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి17:** ఆధ్యాత్మికతతో మనసుకు ఎంతో ప్రశాంతత లభిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలో గల అభయాంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన హనాయ మహా యజ్ఞ కార్యక్రమానికి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆధ్యాత్మికతకు ప్రత్యేకత ఉందని, ఆధ్యాత్మిక వాతావరణంలో మనసుకు ఎంతో ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కొంత సమయం కేటాయించుకోవాలని,మానసిక ఒత్తిడి తగ్గుతుందని అన్నారు.నిర్వాహకులు, వేద పండితులు మహా యజ్ఞాన్ని తలపెట్టడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో దేవాలయ నిర్వహణ కమిటీ సభ్యులు,ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా పెద్దమ్మతల్లి ఊరేగింపు

కమాన్ పూర్ మే 17: కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లెలో నూతనంగా నిర్మించిన ఆలయంలో ప్రతిష్టాపనలో భాగంగా పెద్దమ్మ తల్లి విగ్రహాన్ని శనివారం పిల్లి పల్లెలో ఊరేగించారు. ఇందులో భాగంగా ముందుగా భాజా భజంత్రీల మధ్య గ్రామంలో తిరుగుతూ పాలపో రక ను ఊరేగించారు. అనంతరం దేవాలయం వద్ద పచ్చని పందిరి వేశారు. మహిళలు పచ్చని పాల పోరక వెంట మంగళ హారతులతో ఊరేగించారు. కాగా రెండు రోజులపాటు పెద్దమ్మ తల్లి ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నారు. పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు ముదిరాజ్ కుల బాంధవులు తెలిపారు.

# రైతులను అరిగోస పెడుతున్న కాంగ్రెస్ సర్కార్

## బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సారా రమేష్ గౌడ్





**జననినాదం,తిర్యాణి17:** ఆరుగలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేయకపోవడంతో రైతులు అరిగోస పడుతున్నారని బిజెపి పార్టీ మండల అధ్యక్షులు సార రమేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ఐకెపి సెంటర్ల ద్వారా వరి ధాన్యాన్ని కొనుగోలు చేపట్టడం బాగానే ఉంది కానీ, గతంలో పిఎసిఎస్ ల ద్వారా కొనుగోలు చేసినప్పుడు ధన్యాన్ని కళ్ళం వద్దకే వచ్చి కొనుగోలు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఐ కెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేస్తూ రైతులను పండించిన ధాన్యాన్ని ఐకెపి సెంటర్ల వద్దకే తీసుకురావాలని అనడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. దానికి తోడు వర్షాలు రావడంతో పండించిన దాన్యం నీటిపాలై రైతు శ్రమ వృధా అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతుల వద్దకే వెళ్లి వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. లేనియెడల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

# వసతి గృహాలలో ఖాళీగా ఉన్న అడ్మిషన్ల కొరకు దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం

**జననినాదం,మంచిర్యాల్ ప్రతినిధి17:** జిల్లాలోని వెనుకబడిన తరగతుల ప్రీమెట్రిక్, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలలో ఖాళీగా ఉన్న అడ్మిషన్ల కొరకు 2025-26 విద్యా సంవత్సరానికి గాను అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రీ మెట్రిక్లో 3వ తరగతి నుండి 10వ తరగతి వరకు జిల్లాలోని మంచిర్యాల, లక్షెట్టిపేట, జన్నారం, దండేపల్లి, జైపూర్, మందమర్రి, చెన్నూర్ లలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల వసతి గృహాలలో బి.సి. (227), ఎస్.సి. (63), ఎస్.టి. (23), ఇతరులు (40) మొత్తం 353 మందికి అడ్మిషన్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. పోస్ట్ మెట్రిక్ (కళాశాల వసతిగృహాలు)లో జిల్లాలోని మంచిర్యాల, లక్షెట్టిపేట, బెల్లంపల్లి, చెన్నూర్, మందమర్రి లలోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల వసతి గృహాలలో బి.సి. (244), ఎస్.సి. (117), ఎస్.టి. (31), ఇతరులు (41) మొత్తం 433 మందికి అడ్మిషన్లు ఖాళీగా ఉన్నాయని తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఆన్లైన్లో %www.bchostels.cgg.gov.in% వెబ్సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కుక్కల దాడిలో నీల్గాయి మృతి



**జననినాదం,బెజ్జూర్17:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బెజ్జూర్ రేంజ్ పరిధిలోని సులుగుపల్లి సమీపంలో పిచ్చికుక్కల దాడిలో నీల్గాయి మృతి చెందింది. బెజ్జూర్ మండలం సులుగు పల్లి గ్రామస్తులు, సమాచారం మేరకు, శనివారం నీల్గాయిని కుక్కలు అటవీ ప్రాంతం నుంచి సులుగుపల్లి వైపు పరిగెత్తించిహతమార్చినట్లు, అటవీ అధికారులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలాన్ని బెజ్జూర్ ఇంచార్జ్ రేంజ్ అధికారి శ్రావణ్ కుమార్, సెక్షన్ అధికారి మల్లికార్జున్, బీట్ అధికారి మురళి సందర్శించారు. పంచుల సమక్షంలో మరణించిన నీల్గాయి మృతదేహాన్ని ఖననం చేసినట్లు రేంజ్ అధికారి శ్రవణ్ కుమార్ తెలిపారు.

# పశువుల అక్రమ రవాణాకు చెక్ పెట్టాలి

## ఏఎస్పీ చిత్తరంజన్



**జననినాదం,జైనూర్,మే 17:** రాబోయే బక్రీద్ పండుగను పురస్కరించుకొని పశువుల అక్రమ రవాణాపై కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అక్రమ రవాణన కు అడ్డుకట్ట వేయాలని కొమరం భీం ఆశిఫాబాద్ ఏఎస్పి చిత్తరంజన్ పోలీసులకు ఆదేశించారు. ఆయన పోలీసులతో కలిసి శనివారం మధ్యాహ్నం మండలంలోని జంగావ్ సమీపం లో గల చెక్ పోస్టును సందర్శించి ఈ సందర్భంగా సిఐ,ఎస్ఐ లతో ఎస్పీ మాట్లాడుతూ పశువుల అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టు వద్ద డ్యూటీ లో ఉన్న సిబ్బందితో మాట్లాడి చెక్కపోస్ట్ పనితీరును అడిగి తెలుసుకున్నారు. పశువుల అక్రమ రవాణా నిరోధానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రత్యేకంగా మార్గనిర్దేశనం చేశారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, గేదెలు, మేకలు వంటి పశువులను అక్రమంగా, నిర్దాక్షిణ్యంగా తరలించడాన్ని తీవ్రంగా పరిగణించాలి అని స్పష్టం చేశారు. ప్రతి వాహనాన్ని జాగ్రత్తగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద రవాణాపై వెంటనే పై అధికారులకు సమాచారం ఇవ్వాలని ఏ ఎస్ పి ఆదేశించారు.ఏ ఎస్ పి చిత్తరంజన్ మాట్లాడుతూ, "బక్రీద్ పర్వదినాన్ని శాంతియుతంగా జరుపుకునేందుకు పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటోందని . పశుసంరక్షణ చట్టం 1960 ప్రకారం పశువుల రవాణా విషయంలో ఎలాంటి అక్రమాలను సహించబోమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జైనూర్ సీఐ రమేష్, ఎస్సై రవికుమార్, పోలీసులు పాల్గొన్నారు.

# తాసిల్దార్ సేవలు ప్రశంసనీయం

## బదిలీ అయిన తాసిల్దార్ ఉదయ్ కుమార్ కు సన్మానం



జననినాదం,సిర్పూర్(యు)మే17: సిర్పూర్ (యు) తాసిల్దార్‌గా పనిచేసిన ఉదయ్ కుమార్ జగిత్యాల కు బదిలీ కావడంతో శనివారం జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడ్మేత్ విశ్వనాథ్‌రావు నాయకులు సన్మానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ విశ్వనాథ్ రావు,నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని ఎక్కడ పనిచేసిన ప్రజలకు మంచి సేవలు అందించి సమాజంలో మంచి గుర్తింపు పొందాలని వారు కోరారు. ఇక్కడ చేసిన సేవల విధంగా బదిలీ అయినా ప్రాంతంలో ప్రజలకు మంచి సేవలు అందించి మంచి గుర్తింపుతెచ్చుకోవాలని వారు ఆకాంక్షించారు. ఈ సన్మాన కార్యక్రమంలో బాండేర్ వి,టి,డిఏ, అధ్యక్షులు కుమ్ర భీంరావు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆత్రం దౌవలత్‌రావు, జైనూర్ మండల ఉపాధ్యక్షులు పెందూర్ ప్రకాష్, నాయకులు ఆత్రం ధర్మారావు, ఆత్రం శంకర్, రెవెన్యూ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.



## మహిళల పురోగతికి ఆటంకంగా
# లింగ అంతరాలు

- ఎంట్రీ లెవల్ నుంచి ఉన్నత స్థాయి వరకు అనేక సవాళ్లు
- భారత్, నైజీరియా, కెన్యాలలో ఆందోళనకరం
- మెకిన్సే తాజా నివేదిక వెల్లడి

**దేశంలో మహిళల అభ్యున్నత పట్ల తమకెంతో శ్రద్ధ ఉన్నదన్నట్టు ఉపన్యాసాలతో ఊదరగొట్టే మోడీ సర్కారు.. క్షేత్రస్థాయిలో వారు ఎదుర్కొంటున్న సమస్యలను మాత్రం పరిష్కరించలేకపోతున్నది. 'బేటీ బచావో, బేటీ పడావో', 'ఉజ్వల్ యోజన', 'నారీ శక్తి', అంటూ ఉదాహరణలుగా చూపే బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం.. ఉద్యోగాల విషయంలో మహిళలకు అడ్డంకిగా మారిన లింగ అంతరం అనే సమస్యను నియంత్రించే విషయంలో మాత్రం విఫలమవుతున్నది. దీంతో అన్ని అర్హతలున్నా.. ప్రతి రంగంలోనూ మహిళలు వెనుకబడి పోతున్నారు. మెకిన్సే నివేదిక 'ఉమెన్ ఇన్ ది వర్క్‌ప్లేస్ 2025' నివేదిక ఇదే విషయాన్ని వెల్లడించింది.**న్యూఢిల్లీ : భారత్‌లో రంగమేదైనా లింగ అంతరం అనే సమస్య ఇప్పటికీ ఆందోళన కలిగిస్తున్నది. ఎన్ని ప్రభుత్వాలు మారినా ఈ సమస్య మాత్రం పూర్తిగా తొలగిపోవటం లేదు. అంతో, ఇంతో ప్రభుత్వ పర్యవేక్షణ ఉండే అధికారిక రంగం (ఫార్మల్ సెక్టార్)లోనూ ఈ పరిస్థితులే ఉన్నాయి. లింగ అంతరంతో మహిళలు వెనుకబడిపోతున్నారు. ఫార్మల్ సెక్టార్‌లలో భారత్‌తో పాటు నైజీరియా, కెన్యా దేశాలలో లింగ అంతరాలు స్పష్టంగా ఉన్నాయని మెకిన్సే నివేదిక చెప్తున్నది. 14 లక్షల మందికి పైగా ఉపాధిని కల్పిస్తున్న 324 సంస్థల డేటా ఆధారంగా ఈ అధ్యయనాన్ని నిర్వహించారు. వ్యవస్థాగత అడ్డంకులు, ప్రత్యేక సవాళ్లను ఇది హైలెట్ చేసింది.ఈ నివేదిక ప్రకారంభారత్‌లో ఈ పరిస్థితులు కఠినంగా ఉన్నాయి. ప్రారంభస్థాయి (ఎంట్రీ లెవెల్) నుంచి నిర్వాహక పాత్ర(మేనేజరియల్ రోల్స్)ల వరకు మహిళల పురోగతికి ఆటంకం కలిగించే కఠిన దశను ఎదుర్కొంటున్నది. భారత్‌లోని అధికారిక ప్రయివేటు రంగంలో మహిళలు తమ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్లే విషయంలో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. వారు తమ కెరీర్‌లో ఎంట్రీ లెవెల్ నుంచి నిర్వాహక పాత్రల వరకు ప్రమోషన్లలో అవకాశాలు దక్కటం లేదు. ఇది వారి కెరీర్‌లో పురోగతిని పరిమితం చేస్తున్నది. విశ్వ విద్యాలయం గ్రాడ్యుయేట్లలో దాదాపు సగం మంది వారు ఉన్నప్పటికీ.. ఉన్నత స్థాయిలలో మాత్రం మహిళల ప్రాతినిధ్యం తక్కువగా ఉన్నది. ప్రారంభ అడ్డంకులు, శ్రామిక శక్తిలో తీవ్ర తగ్గుదలఫార్మల్ సెక్టార్‌లో ముందుకెళ్లే విషయంలో మహిళలకు అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. యూనివర్సిటీ గ్రాడ్యుయేట్లు 48 శాతం ఉంటే.. ప్రారంభస్థాయిలో కేవలం 33 శాతం రోల్స్‌ను వారు పోషిస్తుండటం గమనార్హం. ఇక మేనేజరియల్ స్థాయిలో ఈ ప్రాతినిధ్యం ఇంకా తగ్గుదలను చూస్తున్నది. 24 శాతం మంది మాత్రమే ఇలాంటి స్థానాల్లో ఉంటున్నారు. ఈ స్థాయిలో పురుషులు పదోన్నతిని పొందే అవకాశం 2.1 రెట్లు ఉన్నట్టు తెలుస్తున్నది. ఇది అభివృద్ధి అవకాశాలలో వ్యవస్థాగత లింగ అసమానతలను ఎత్తి చూపుతున్నది. భారత ప్రయివేటు సెక్టార్‌లోని సీ-సూట్ స్థానాల్లో 17 శాతం మాత్రమే మహిళలు ఉన్నారు. సీనియర్ లీడర్‌షిప్‌నకు వెళ్లటంలో మహిళలకు ఉన్న పరిమిత యాక్సెస్‌ను ఇది తెలియజేస్తున్నది. శ్రామికశక్తిలోకి ఆలస్యంగా స్త్రీలుమహిళల ప్రాతినిధ్యం విషయంలో వయసు అనే అంశం కూడా కీలకంగా మారుతున్నది. పురుషుల కంటే మహిళలు శ్రామికశక్తిలో చాలా ఆలస్యం చేరుతారు. ఈ విషయంలో ప్రారంభస్థాయిలో పురుషుల సగటు వయసు 32 ఏండ్లయితే.. మహిళది 39 ఏండ్లుగా ఉన్నది. అంటే సగటు వయసు అంతరం ఏడేండ్లు. కొన్ని రంగాలలో ఈ అసమానతలు మరింత ఎక్కువగా కనిపిస్తాయి. ఆర్థిక సేవలలో మహిళలు ఎంట్రీ-లెవల్ పాత్రలలో 31 శాతం ఉన్నారు. కానీ, సీ-సూట్ స్థానాల్లో 13 శాతమే ఉండటం గమనార్హం. న్యాయవాద వృత్తి కూడా ఇదే విధమైన క్షీణతను చూపిస్తున్నది. మహిళలు ఎంట్రీ-లెవల్ రోల్స్‌లో 51 శాతం ఉన్నారు. కానీ.. సీనియర్ లీడర్‌షిప్‌లో మాత్రం వారి వాటా 32 శాతంగానే ఉండటం గమనార్హం. 'ప్రభుత్వాలు వారిని ప్రోత్సహించాలి'సామాజిక, కుటుంబ సమస్యలు, బాధ్యతలను ఎదుర్కొని మరీ ఉద్యోగాలు చేస్తున్న మహిళల విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరింతగా దృష్టిని సారించాలని సామాజికవేత్తలు, కార్యకర్తలు అంటున్నారు. వారిని మరింతగా ప్రోత్సహించాలని చెప్తున్నారు. మహిళాసాధికారతను సాధించటం కోసం మహిళలకు మరిన్ని అవకాశాలు కల్పించేలా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని వారు సూచిస్తున్నారు. ఈ విషయంలో ఫార్మల్ సెక్టార్‌లోని సంస్థలకూ ఆదేశాలివ్వాలని చెప్తున్నారు.

## రామయ్య - సోమయ్య



రామాపురం అనే గ్రామంలో రామయ్య, సోమయ్య ఉన్నారు. రామయ్యది పేద కుటుంబం. సోమయ్యది ధనిక కుటుంబం. డబ్బు ఉందన్న అహంకారాన్ని సోమయ్య తన మాటల్లో, చేతల్లో చూపిస్తాడు. రామయ్య మాత్రం అలా కాదు. చాలా మంచివాడు. ఎవరు ఆపదలో ఉన్నా తన చేతనైన సాయం చేస్తాడు.ఒకసారి రామయ్య మిత్రుడు చంద్రయ్యకు ఆరోగ్యం బాగోలేదు. ఆపరేషన్ కోసం డబ్బు అవసరమవుతుంది. అప్పుడు చంద్రయ్య, సోమయ్య దగ్గరికి వెళ్ళి సహాయం చేయమని అడిగాడు. కానీ సోమయ్య సహాయం చేయడు. అప్పుడు రామయ్య, తన దగ్గర ఉన్న కొంత డబ్బుని ఇచ్చి చంద్రయ్యకి చికిత్స చేయించాడు. చంద్రయ్యకి ఆరోగ్యం కుదుటపడింది. పట్నంలో వ్యాపారం చేయాలని వెళుతూ తనకి ఎంతో సాయం చేసిన రామయ్యని కూడా తీసుకెళ్లాడు. మిత్రులిద్దరూ పట్నంలో వ్యాపారం చేసి బాగా డబ్బులు సంపాదించారు. వాళ్లు సంపాదించిన దాంట్లో పేదలకు సాయం చేయాలని నియమంగా పెట్టుకున్నారు.ఒక రోజు చంద్రయ్య, రామయ్య అన్నదానం చేస్తున్న చోటికి సోమయ్య వచ్చాడు. తన పరిస్థితి ఏమీ బాగోదు. సోమయ్యని చూసి మిత్రులి ద్దరూ ఆశ్చర్యపోయారు. తన ఇంట్లో జరిగిన అగ్ని ప్రమాదానికి సర్వం కోల్పోయి రోడ్డున పడిన సంగతి తెలుసుకుని కొంత డబ్బు ఇచ్చారు. అప్పుడు 'నేను మిమ్మల్ని చాలా అవమానించాను. ఆపదలో సాయం చేయలేదు. అయినా నాకు సహాయం చేశారు' అని సోమయ్య మిత్రులిద్దరినీ క్షమాపణ కోరాడు. 'డబ్బు శాశ్వతం కాదు సోమయ్య. ఆ రోజు నీ దగ్గర ఉంది. ఈ రోజు మా దగ్గర ఉంది. అంతే. డబ్బుందన్న అహంకారం పోకుండా ఆపదలో ఉన్న వారికి సాయం చేయడమే మనల్ని కలకాలం కాపాడుతుంది' అని మిత్రులిద్దరూ ముక్తకంఠంతో అనడంతో ఇక నుంచి తన ప్రవర్తన మార్చుకోవాలని సోమయ్య అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

# పాత వాహనాలకు చెక్...

హైదరాబాద్, మే 17,: జీవితాంతం కష్టపడి డబ్బులు కూడా పెట్టుకుని.. లక్షలు పెట్టి వాహనాలు కొనుగోలు చేస్తున్నారు. అయితే ఈ వాహనాల్లో కొన్ని దొంగల పాలవుతున్నాయి. ఒకసారి ఏదైనా వాహనం దొంగిలించబడిందంటే తిరిగి దక్కించుకోవడం కష్టతరంగా మారింది. చాలామంది చోరులు వాహనాలను కొనుగోలు చేసిన తర్వాత వెంటనే నెంబర్ ప్లేట్లను మార్చేసి.. ముఖ్యమైన పార్ట్‌లను కూడా తీసేస్తున్నారు. అలా చేసి ఇతర రాష్ట్రాల్లో విక్రయిస్తున్నారు. అయితే ఈ సమస్యను పరిష్కరించడానికి గతంలో కొందరు సుప్రీంకోర్టులో పిటీషన్ వేయగా కొన్ని ఆదేశాలను జారీ చేసింది. ఆ ఆదేశాలను ఇప్పుడు తెలంగాణ ప్రభుత్వం అమలు చేయబోవుంది. 2025 సెప్టెంబర్ నుంచి ప్రతి వాహనానికి హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ ఉండాలని నిర్ణయించింది. అయితే ఈ నెంబర్ ప్లేట్ను ఇంటికే తెచ్చుకునే అవకాశం ఉందా? అంటే కచ్చితంగా ఉంది. ఇందుకోసం ఆన్లైన్లో అప్లై చేయాల్సి ఉంటుంది. అది ఎలాగంటే?సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు 2019 కంటే ముందు వాహనాలు కొనుగోలు చేసుకున్న వారు ను తప్పనిసరిగా ఉంచుకోవాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం సెప్టెంబర్ 30 2025 గడువుగా నిర్ణయించింది. ఈ లోగా వాహనాలు ఉన్నవారు సెక్యూరిటీ ప్లేట్లు తప్పనిసరిగా మార్చుకోవాలని పేర్కొంది. హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ వల్ల దొంగతనాలను అరికట్టవచ్చని, అలాగే రహదారి భద్రత ఏర్పాటు చేసుకోవచ్చని తెలిపింది. అయితే సాధారణంగా హాయ్ సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ ను మార్చుకోవాలంటే రేడియం సెంటర్ లోకి వెళ్లి చేంజ్ చేయాల్సి ఉంటుంది. ఇలా మార్చుకుంటే కనీసం రూ. 320 నుంచి రూ. 400 వరకు చార్జ్ అవుతుంది. అయితే కొందరు వీటిని నాణ్యమైనవిగా ఇవ్వడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ఇలాంటి సమయంలో నేరుగా రిజిస్ట్రేషన్ శాఖ నుంచే ఐ సెక్యూరిటీ నెంబర్ ప్లేట్లు ఇంటికి తీసుకువచ్చే అవకాశం ఉంది. ఆన్లైన్లో అప్లై చేసుకోవడం ద్వారా పై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ ఇంటికే వస్తుంది. అదెలా చేయాలంటే?
ముందుగా గూగుల్ లోకి వెళ్ళాలి. ఈ వెబ్సైట్ ఓపెన్ చేయగానే హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ అనే ఆప్షన్ కనిపిస్తుంది. దీనిపై క్లిక్ చేయగానే దానికి సంబంధించిన పేజీ ఓపెన్ అవుతుంది. ఇందులో వాహనదారుల సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. ఇందులో కారు, ద్విచక్ర వాహనం, ఆటో, లారీ ఇలా ఏ వాహనమైన ఇందులో ఐ సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ కోసం బుకింగ్ చేసుకోవచ్చు. ఆ తర్వాత డెలివరీ అడ్రస్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇప్పుడు చెల్లించాల్సి ఉంటుంది. ఇలా చెల్లించిన తర్వాత ఇంటి అడ్రస్ కు హై సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్ వస్తుంది. 2019 సెప్టెంబర్ 30 తర్వాత ఈ నెంబర్ ప్లేట్ వాహనాలకు లేకపోతే పోలీసులు జరిమానా వేసి అవకాశముంది. ఈ జరిమానా భారీగా ఉండనుంది. అందువల్ల తెలంగాణలోని వాహనాలు ఉన్నవారు ఐ సెక్యూరిటీ రిజిస్ట్రేషన్ ప్లేట్లు తప్పనిసరిగా మార్చుకోవాల్సి ఉంటుంది.

## విద్యుత్ ను పునరుద్ధరించిన సిబ్బంది



కమాన్ పూర్‌మే 17: కమాన్ పూర్ మండలంలోని సిద్ది పల్లె గ్రామంలో విద్యుత్ సిబ్బంది విద్యుత్ ను పునరుద్ధరించారు.
శుక్రవారం రాత్రి ఒకేసారి భారీ వర్షంతో పాటు గాలి దుమారం రావడంతో కమాన్ పూర్ నుండి సిద్ధిపల్లెకు వెళ్లే విద్యుత్ లైన్ పై చెట్ల కొమ్మలు విరిగిపడడంతో విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది. దీంతో ఏఈ అశోక్ ఆదేశాల మేరకు లైన్ ఇన్ ఆ స్పెక్టర్ సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో లైన్మెన్ కలవేన ఓదెలు గోస్కుల మొగిలి నల్లవెల్లి జలపతి పడాల కుమార్ మహంకాళి శ్రీనివాస్ సునీల్ సంతు లు ఆగమేఘాల మీద విద్యుత్ తీగల పై ఉన్న కొమ్మలను తొలగించారు. ఈ చెట్లతో గాలి దుమారం వచ్చిన సమయంలో విద్యుత్కు అంతరాయం ఏర్పడేది. దీంతో విద్యుత్ తీగల వద్ద ఉన్న కొమ్మలను తీసివేసి విద్యు త్ పునరుద్ధరించారు.

## తారు రోడ్డు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం



రామడుగు: రామడుగు మండలం తిరుమలపూర్ నుండి కారుపాకపల్లి మీదుగా రామడుగు మండల కేంద్రం వరకు గతంలోనే మంజూరైన తారు రోడ్డు ను వెంటనే నిర్మించాలని శనివారం ఎమ్మెల్యే వేడిపల్లి సత్యం కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తడగొండ హనుమంతు నర్సింగం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### విదేశాల్లో భారత్‌కి ప్రాతినిధ్యం వహించడం సంతోషంగా ఉంది : జాన్ బ్రిట్టాస్

తిరువనంతపురం : ఉగ్రవాదాన్ని వ్యతిరేకించడానికి కేంద్రం సిద్ధమైంది. పాక్ చేసిన ఉగ్రదాడిపైనా, ఆపరేషన్ సిందూర్‌పై విదేశాలకు చెప్పేందుకు కేంద్రం ఏడు అఖిలపక్ష బృందాలను ఏర్పాటు చేసింది. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా భారత్ గళం విప్పడం..అఖిలపక్ష సభ్యులు.. ఆ బృందాలకు నాయకత్వం వహించడం పట్ల తమ పార్టీ సంతోషం వ్యక్తం చేసిందని సిపిఐ(ఎం) ఎంపి జాన్ బ్రిట్టాస్ తెలిపారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'ఉగ్రవాదానికి వ్యతిరేకంగా దేశం యొక్క విస్తృత లక్ష్యం కోసం పని చేయడం, విదేశాల్లో భారత్‌కి ప్రాతినిధ్యం వహించడం మాకు సంతోషంగా ఉంది. కేంద్ర ప్రభుత్వంతో కొన్ని అంశాలపై మాకు విభేధాలు ఉన్నాయి. ఉదాహరణకు ప్రధానితో అఖిలపక్ష సమావేశం కానీ, పెహల్గామ్ ఉగ్రదాడి అనంతరం ప్రత్యేక పార్లమెంటు సమావేశాల్ని ఏర్పాటు చేమని అడిగినా కేంద్రం వినలేదు. ఇలాంటి అనేక అంశాలపై కేంద్రంతో మాకు విభేధాలున్నాయి. అయినప్పటికీ ఉగ్రవాదంపై కేంద్రం స్పందించడం.. విదేశాల్లో భారత్ ప్రాతినిధ్యం వహించడం తమ పార్టీ సంతోషంగా ఉంది' అని ఆయన అన్నారు.

# ఆరోగ్య సంరక్షణలో తెలంగాణ టాప్

## కేసీఆర్ ప్రభుత్వానికి కేంద్రం కితాబు

హైదరాబాద్, మే 17: తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పాలనలో మాతా-శిశు ఆరోగ్య సంరక్షణలో గణనీయమైన పురోగతి సాధించి, దక్షిణ భారతదేశంలో కేరళ తర్వాత రెండవ స్థానంలో నిలిచింది. కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన 2019-2021 నమూనా నమోదు వ్యవస్థ (ఎస్ఆర్ఎస్) గణాంక నివేదిక ప్రకారం, తల్లి మరణాల రేటు (ఎంఎంఆర్), శిశు మరణాల రేటు (ఐఎంఆర్) తగ్గించడంలో తెలంగాణ రాష్ట్రం దేశ సగటును మించి అద్భుత పనితీరు కనబరిచింది. ఈ విజయం రాష్ట్రంలో అమలైన ఆరోగ్య కార్యక్రమాలకు, ముఖ్యంగా గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన చర్యలకు నిదర్శనంగా నిలుస్తుంది.ఎస్ఆర్ఎస్ నివేదిక ప్రకారం, తల్లి మరణాల రేటు (ఎంఎంఆర్)లో తెలంగాణ 45తో దక్షిణ భారతదేశంలో కేరళ(20) తర్వాత రెండో స్థానంలో ఉంది. దేశ సగటు ఎంఎంఆర్ 93గా ఉండగా, దక్షిణ భారత సగటు 47గా నమోదైంది. ఇతర దక్షిణ రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ (46), తమిళనాడు (49), కర్ణాటక (63)తో పోలిస్తే తెలంగాణ గణనీయంగా మెరుగైన స్థితిలో ఉంది. ఉత్తర రాష్ట్రాలైన మధ్యప్రదేశ్ (175), ఛత్తీస్‌గఢ్ (132), ఉత్తరప్రదేశ్ (151)లతో పోల్చినప్పుడు తెలంగాణ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థ శ్లాఘనీయమైన పనితీరును కనబరిచింది.శిశు మరణాల రేటులో గణనీయమైన తగ్గుదల శిశు మరణాల రేటు (ఐఎంఆర్) విషయంలోనూ తెలంగాణ రాష్ట్రం దేశ సగటు (27) కంటే మెరుగైన పనితీరును చూపింది. తెలంగాణలో ఐఎంఆర్ 20గా నమోదైంది, ఇది కేరళ(6), తమిళనాడు(12), కర్ణాటక(17), ఆంధ్రప్రదేశ్(22)తో పోలిస్తే గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. 2014లో తెలంగాణ ఏర్పడినప్పుడు ఐఎంఆర్ 39గా ఉండగా, 2021 నాటికి ఇది 20కి తగ్గడం విశేషం. గ్రామీణ ప్రాంతాల్లో ఐఎంఆర్ 23, పట్టణ ప్రాంతాల్లో 16గా నమోదైంది, ఇది రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్య సంరక్షణ సేవల సమర్థతను తెలియజేస్తుంది.ఐదేళ్లలోపు చిన్నారుల మరణాల రేటు(అండర్?5 మోర్టాలిటీ రేట్)లో కూడా తెలంగాణ గణనీయమైన పురోగతిని సాధించింది. 2014?15లో ఈ రేటు 41గా ఉండగా, 2021 నాటికి 22కి తగ్గింది, ఇది దేశ సగటు(31) కంటే మెరుగైన స్థితిని సూచిస్తుంది. దక్షిణ రాష్ట్రాల్లో కేరళ(8), తమిళనాడు (14) తర్వాత తెలంగాణ ఈ విషయంలో మూడో స్థానంలో నిలిచింది.మాతా?శిశు ఆరోగ్య సంరక్షణలో సాధించిన ఈ విజయం బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన వివిధ ఆరోగ్య కార్యక్రమాల ఫలితంగా చెప్పవచ్చు. కేసీఆర్ కిట్ పథకం, ఆరోగ్యశ్రీ, గర్భిణీ సంరక్షణ కేంద్రాల బలోపేతం, గ్రామీణ ఆరోగ్య సౌకర్యాల మెరుగుదల, పోషకాహార కార్యక్రమాలు వంటి చర్యలు ఈ విజయంలో కీలక పాత్ర పోషించాయి. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భిణులకు, బాలింతలకు అందించిన పోషకాహారం, టీకాల కార్యక్రమాలు, ఆసుపత్రుల్లో సమర్థవంతమైన సేవలు ఈ రేట్ల తగ్గింపునకు దోహదపడ్డాయి.తెలంగాణ ఆరోగ్య సంరక్షణ విజయాలు దక్షిణ భారత రాష్ట్రాలతో పోల్చినప్పుడు మరింత స్పష్టమవుతాయి. తల్లి మరణాల రేటు (ఎంఎంఆర్): కేరళ (20), తెలంగాణ (45), ఆంధ్రప్రదేశ్ (46), తమిళనాడు (49), కర్ణాటక (63). శిశు మరణాల రేటు (ఐఎంఆర్): కేరళ (6), తమిళనాడు (12), కర్ణాటక (17), తెలంగాణ (20), ఆంధ్రప్రదేశ్ (22). ఐదేళ్లలోపు మరణాల రేటు: కేరళ (8), తమిళనాడు (14), తెలంగాణ (22).ఇంకా మెరుగుపరిచే అవకాశాలు..: ఈ గణాంకాలు తెలంగాణ రాష్ట్రం ఆరోగ్య రంగంలో సాధించిన స్థిరమైన పురోగతిని సూచిస్తాయి. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో సమతుల్య ఆరోగ్య సేవలను అందించడంలో రాష్ట్రం విజయవంతమైంది. తెలంగాణ రాష్ట్రం ఈ విజయాలను కొనసాగించడానికి, మరింత మెరుగైన ఆరోగ్య సేవలను అందించడానికి కొన్ని అదనపు చర్యలు చేపట్టవచ్చు.
గ్రామీణ ఆరోగ్య సౌకర్యాల విస్తరణ: గ్రామీణ ప్రాంతాల్లో ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సంఖ్యను మరింత పెంచడం. వైద్య సిబ్బంది శిక్షణ: డాక్టర్లు, నర్సులు, ఆశా కార్యకర్తలకు అధునాతన శిక్షణ అందించడం. జనసామాన్యంలో అవగాహన: గర్భిణి సంరక్షణ, శిశు ఆరోగ్యం గురించి ప్రజల్లో అవగాహన కల్పించే కార్యక్రమాలను ముమ్మరం చేయడం. తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పాలనలో మాతా?శిశు ఆరోగ్య సంరక్షణలో సాధించిన విజయాలు దేశవ్యాప్తంగా ఆదర్శనీయంగా నిలుస్తున్నాయి. కేంద్రం విడుదల చేసిన ఎస్ఆర్ఎస్ నివేదిక ఈ పురోగతిని ధ్రువీకరిస్తూ, తెలంగాణ ఆరోగ్య రంగంలో సాధించిన స్థిరమైన అభివృద్ధిని హైలైట్ చేస్తోంది. ఈ విజయం రాష్ట్ర ప్రభుత్వం, ఆరోగ్య శాఖ, స్థానిక సంస్థలు, ప్రజల సమిష్టి కృషి ఫలితమని చెప్పవచ్చు.

## శ్రీ వైద్య ఫౌండేషన్ మెగా ఉచిత వైద్య శిబిరానికి భారీ స్పందన

మంథని ప్రతినిధి,మే17: శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని పటేల్ ఐ కేర్ లో శనివారం మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించగా ప్రజల నుండి భారీ స్పందన లభించింది. శ్రీ వైద్య ఫౌండేషన్ సహకారంతో మండలంలోని పలు గ్రామాలకు చెందిన ప్రజలకు, పట్నంలోని ఆటో డ్రైవర్లకు షుగర్, బీపీ రోగ నిర్ధారణ పరీక్షలు ఉచితంగా నిర్వహించారు. అలాగే కరీంనగర్ మెడికవర్ ఆసుపత్రి వైద్య



సిబ్బంది ప్రజలకు ఉచితంగా గుండె పరీక్షలు నిర్వహించగా, పటేల్ ఐ కేర్ ఆస్పత్రి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి పుష్పగిరి కంటి ఆసుపత్రిలో ఉచితంగా కంటి శస్త్ర చికిత్సలు చేయిస్తామని తెలిపారు. నిరుపేద ప్రజల ఆరోగ్య సమస్యలకు ఉచిత వైద్య సేవలు అందిస్తున్న శ్రీ వైద్య ఫౌండేషన్, మెడికవర్ ఆసుపత్రి యాజమాన్యానికి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ వైద్య ఫౌండేషన్ చైర్మన్ బుద్ధార్తి సతీష్ కుమార్, సహాయ చారిటీ చైర్మన్ మెడగొని వెంకటేష్, కుడుదుల రంజిత్ పటేల్ , మెడికవర్ ఆసుపత్రి సెంటర్ హెడ్ గుర్రం కిరణ్, డాక్టర్ హర్షిత్, ఆసుపత్రి మార్కెటింగ్ మేనేజర్ కోట కరుణాకర్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ శ్రీనివాస్ బొంగోని హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# పెరుగుతున్న అసంతృప్తులు



హైదరాబాద్, మే 17,: తెలంగాణలో కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కావొస్తోంది. ఆరు గ్యారంటీలు సహా పలు హామీల తో అధికారంలోకి వచ్చిన రేవంత్ ప్రభుత్వం ఒక్కో పథకాన్ని అమలు చేసుకుంటూ వస్తోంది. గత బీఆర్ఎస్ చేసిన అప్పులు, వాటికి వడ్డీలు చెల్లిస్తూ మరోవైపు..అభివృద్ధి, సంక్షేమ పథకాలను అమలు చేస్తూ? కష్టాలతో నెట్టుకొస్తున్నారు సీఎం రేవంత్ రెడ్డి.ఇదిలా ఉంటే పార్టీలో, పాలనలో అధికార పార్టీ నేతల తీరు మరోరకంగా ఉంది. పవర్ లోకి వచ్చినా?పవర్ లేకుండా పోయిందని కొందరు?ఏళ్ళ తరబడి కంట్లో ఒత్తులేసుకుని ఎదురు చూస్తున్నా..పదవులు రావడంలేదని మరికొందరు?నిత్యం ఇలా అసంతృప్తితో రగిలిపోతున్నారట. ఇదే ఇప్పుడు సర్కార్ పార్టీకి పెద్ద తలనొప్పిగా మారిందట.అవును గెలిచిన ఎమ్మెల్యేల నుంచి పార్టీలో దశాబ్దాలుగా జెండా పట్టుకుని తిరుగుతున్న వారందరిలో ఇప్పుడు టన్నుల కొద్ది ఆగ్రహావేశాలు, అసంతృప్తి జ్వాల లు..ఆరని కోపాల్ తాపాల్ ఎగిసి పడుతున్నాయట. దీనికి అద్దం పట్టేలా మొన్నామధ్య..నల్గొండ జిల్లాకు చెందని అధికార పార్టీ ఎమ్మె ల్యే.. సెక్రటేరియేట్ గేట్ ముందు వ్యక్తం చేసిన ఆగ్రహం. ఎమ్మెల్యేగా గెలిచి..నియోజకవర్గ సమస్యల పరిష్కారం చేయలేక పోతున్నానంటూ ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారట. అంతేకాదు తమ సమస్యలు మంత్రులకు చెప్పినా..అధికారులకు చెప్పినా?ఫైల్ మాత్రం సెక్రటేరి యట్ గేట్ కూడా దాటడం లేదని ఊగిపోయిన ఆ సదరు ఎమ్మెల్యే.. ఏకంగాతన చేతిలో ఉన్న ఫైల్ ను విసిరికొట్టి తన ఆగ్రహాన్ని కొంత చల్లార్చుకున్నారట. ఇదే పరిస్థితి అధికార పార్టీలో ఉన్న మెజారిటి ఎమ్మెల్యేలు ఎదుర్కొంటున్నారని టాక్.ఇక గెలిచిన హస్తం పార్టీ ఎమ్మెల్యేల పరిస్థితి ఇలా ఉంటే.. పార్టీ పదవులకోసం గాంధీభవన్ లో నేతలు ధర్నాలకు దిగుతున్నారు. ఏకంగా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు..పార్టీ పదవుల్లో మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడంలేదని గాంధీభవన్ లో ధర్నాకు దిగడం పార్టీలో హాట్ టాపిక్ గా మారింది. అంతేకాదు పార్టీ రాష్ట్ర ప్రెసిడెంట్, సీఎం, కొందరు మంత్రులు తమ వారికే పదవులు కట్టబెడుతున్నారంటూ ఆమె బహిరంగంగా టార్గెట్ చేయడంతో అధికారంలో ఉన్న హస్తం పార్టీ పరువు గాంధీభవన్ గేట్ దాటిందనే చర్చ నడుస్తోంది.పార్టీ కార్యవర్గంలో కూడా పార్టీకి పనిచేసిన వారికి కాకుండా..పదవుల్లో ఉన్న కొందరు? తమ వారికి పంచుతారని..పార్టీ ఎంపికను తప్పుబడుతూ సునీతా రావ్ రేపిన మంటలు హస్తం పార్టీ పెద్దలకు పెద్ద తలనొప్పిగా మారిందట. ప్రెసిడెంట్, సీఎం వాళ్ల మనుషులకే పదవులు ఇచ్చు కుంటే మరి పార్టీలో మిగతా వారి పరిస్థితి ఏంటంటూ గాంధీభవన్ లో కొందరు సీరియర్ నేతలు లోలోపల గొనుక్కొంటున్నారట.వీరి పరిస్థితి ఇలా ఉంటే..ఏడాదిన్నర అయినా..పూర్తి కెబినెట్ ను విస్తరించకపోవడంపై సీనియర్ ఎమ్మెల్యేలు తీవ్ర అసంతృప్తితో రగిలిపోతున్నారట. ఖాళీగా ఉన్న ఆరు బెర్త్ లకు డజన్ మంది ఎమ్మెల్యేలు గురి పెట్టుకుని కూర్చున్నారు. ఎవరికి వారు ఢిల్లీ పెద్దలను, సీఎం, సీనియర్ మంత్రుల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూనే ఉన్నారు. కులాలు, ప్రాంతాలు, ఆర్థిక, అంగ బలం.. ఇలా తమ క్వాలిటిస్ ను ఢిల్లీ పెద్దల చెవికి తాకేలా ఎవరికి వారు లాబీయింగ్ చేసుకునే పనిలో ఉన్నారు.ఇంత జరగుతున్నా క్యాబినెట్ విస్తరణపై ఢిల్లీ నుండి గ్రీన్ సిగ్నల్ డైలీ సీరియల్ ను తలపిస్తుండటంతో కొందరు బయటికి అసంతృప్తిని వెళ్లగక్కుతుంటే..మరి కొందరు లోలోపలే అసంతృతో రగిలిపోతున్నా.. గాడ్ ఫాదర్లను నమ్ముకుని పెదవి దాటనీయడం లేదు.ఖాళీ ఖజానాతో..కష్టాలకు ఓర్చీ పాలన సాగిస్తున్నా.. వీటిని పట్టించుకోకుండా పదవులకోసం, నేతలు ఇంతగా పాకులాడుతారా..? ప్రభుత్వాన్ని ఓన్ చేసుకోకపోతే ఎలా?? ప్రభుత్వం అంటే తానొక్కడినే కాదని సీఎం రేవంత్ ఎమ్మెల్యేలకి నొక్కి చెప్తున్నారట. ఇలాగైతే ఎలా అంటూ సీఎం సైతం అసంతృప్తితో ఉన్నారన్న టాక్ విన్పిస్తోంది.ఇలా మొత్తానికి అధికార పార్టీలో సీఎం రేవంత్ రెడ్డి నుండి మొదలుకొని ఎమ్మెల్యేలు, పార్టీ నేతలు?ఇలా అందరిలో..సంతృప్తి లెవల్ తగ్గిపోయి.. అసంతృప్తి జ్వాలలు మాత్రం ఎగిసెగిసి పడుతున్నాయట. మరి వీటికి ఢిల్లీ పెద్దలు ఎలా బ్రేకులు వేస్తారో చూడాలి మరి.


## వైఎస్ రెడ్డి ఎవరో తెలుసా

విజయవాడ, మే 17: ముంబైలో టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్ గా పని చేస్తున్న వైఎస్ రెడ్డి అనే వ్యక్తిని ఈడీ అరెస్టు చేసింది. ముంబై, హైదరాబాద్ తో పాటు 12 చోట్ల సోదాలు నిర్వహించిన ఈ డి నగదు, నగలు స్వాధీనం చేసుకుంది. మొత్తం 9 కోట్లు ఐదు వందల నోట్లు దొరికాయి. 8 కోట్ల రూపాయల విలువచేసే బంగారు ఆభరణాలు కూడా స్వాధీనం చేసుకున్నారు. ఇతర ఆభరణాలతో కలిపి మొత్తం 23 కోట్ల రూపాయల విలువచేసే నగలు నగదు స్వాధీనం చేసుకున్నారు. ముంబైలో 41 భవనాలకు అక్రమ అనుమతులు ఇచ్చారని ఆరోపణలపై ఈడి కేసు నమోదు చేసింది. బిల్డర్స్ తో కుమ్మక్కై అనధికారికంగా అనుమతులు ఇచ్చినట్లు గుర్తించారు. అనధికార భవన అనుమతుల ద్వారా మనీ లాండరింగ్‌కు సంబంధించిన కార్యకలాపాలు జరిగినట్లు ఈడీ తేల్చిది. ఈ కేసు ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ (ఖఓఒం), 2002 కింద నమోదు చేశారు. ఈడీ హైదరాబాద్ మరియు ముంబైలోని వై.ఎస్. రెడ్డి నివాసాలు, కార్యాలయాలలో సోదాలు నిర్వహించి, అక్రమ ఆర్థిక లావాదేవీలకు సంబంధించిన ఆధారాలను సేకరించింది. ఈడీ అధికారులు గణనీయమైన మొత్తంలో నగదు, బంగారం, మరియు వజ్రాలను స్వాధీనం చేశారు. ఈ కేసులో ఇతర వ్యక్తులు లేదా సంస్థల ప్రమేయం ఉందా అనే కోణంలో కూడా దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటన గురించి సోషల్ మీడియాలో విస్తృతంగా చర్చ జరుగుతోంది. వాసాయి-విరార్ ప్రాంతంలో దశాబ్ద కాలంగా అవినీతికి పాల్పడుతున్నారు. మురుగునీటి శుద్ధి, డంపింగ్ కోసం ఉద్దేశించిన భూమిపై అక్రమంగా నలభై ఒక్క భవనాలు నిర్మించారు. ఎప్పుడూ అమ్మకూడని లేదా నిర్మించకూడని భూమిగా దాన్ని నిర్ధారించరా?. అయితే సంవత్సరాలుగా, బిల్డర్లు నకిలీ అనుమతులను ఉపయోగించి ఈ ఫ్లాట్‌లను కొనుగోలుదారులకు విక్రయించారు. వాసాయి-విరార్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పట్టించుకోలేదు. ఈ వైఎస్ రెడ్డి కీలకంగా ఉన్నారు. ఈ నిర్మాణాలను కూల్చివేయాలని బాంబే హైకోర్టు కూల్చివేతకు ఆదేశించింది. సుప్రీంకోర్టు దానిని సమర్థించింది.

## అమల్లోకి రానున్న ఇందిరా జలసిరి పథకం

మహబూబ్ నగర్ మే 17,: రైతు భరోసాపై ఇటీవల శుభవార్త చెప్పిన తెలంగాణ ప్రభుత్వం తాజాగా పోడు రైతులకు తీపి కబురు చెప్పింది. తెలంగాణ వ్యాప్తంగా పోడు పట్టాలు పొందిన 2.10 లక్షల మంది రైతులకు 'ఇందిర సౌర గిరి జల వికాసం' పథకం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తద్వారా 6 లక్షల ఎకరాల మేర పోడు రైతులకు ప్రయోజనం చేకూరనుంది. అందించనున్నారు. ఈ నెల 18న అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్ మండలం మాచారంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో కలిసి తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఈ పథకాన్ని ప్రారంభించనున్నారు.ఇందిర సౌర గిరి జల వికాసం పథకం కోసం వచ్చే ఐదేళ్లలో (ఈ ఆర్థిక ఏడాది నుంచి 2029-30 వరకు) దాదాపు రూ.12,600 కోట్లను ఖర్చు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత సంవత్సరంలో సర్కార్ రూ.600 కోట్ల ను ఖర్చు చేయనుండగా, వచ్చే ఏడాది నుంచి నాలుగేళ్ల పాటు రూ.3వేల కోట్ల చొప్పున పోడు పట్టాలు పొందిన రైతుల కోసం ఖర్చు చేయనున్నారు. ఇందిర సౌర గిరి జల వికాసం అమలుకు ఎస్టీ ఎస్డీఎఫ్ నిధులను ప్రభుత్వం వినియోగించనుందని సమాచారం. రాష్ట్రంలోని పోడు పట్టాల రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం ఈ స్కీమ్ అమలు చేయాలని భావిస్తోంది. పోడు పట్టాలు పొందిన రైతులకు ఇందిర సౌర గిరి జల వికాసం పథకం అమలుకు అనుమతులు మంజూరు చేస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు సైతం జారీ చేసింది. ఈ స్కీమ్ ద్వారా పోడు పట్టాలు పొందిన రైతుల భూముల్లో బోర్లు వేయడం, వాటికి సోలార్ పంపు సెట్లు అందించడం లాంటి మరెన్నో మౌలిక సౌకర్యాలను ప్రభుత్వం కల్పించనుంది.పోడు రైతులకు ఎలాంటి ఖర్చులు లేకుండా, ప్రభుత్వమే ఆ ఖర్చులను భరించనుంది. గిరిజనులపై ఎలాంటి బారాన్ని మోపడం లేదని అధికారులు తెలిపారు. మండలాల వారీగా మే 25వ తేదీ వరకు అర్హులైన ఎస్టీ రైతులను గుర్తించాలి. జూన్ 10 వరకు క్షేత్రస్థాయిలో పరిశీలనతో పాటు భూగర్భ జలాల సర్వే, ఇతర అంచనాలు సిద్ధం చేయాలి. జిల్లాస్థాయిలో మే 30 నాటికి సర్వే, ఇతర పనులకు టెండర్లు సైతం ఖరారు చేయాలి. జూన్ 25 నాటికి ఎంపిక చేసిన ప్రాంతాల్లో పనులు అప్పగించాలి. జూన్ 26 నుంచి వచ్చే ఏడాది మార్చి 31 వరకు పోడు భూముల అభివృద్ధి, బోరుబావుల ఏర్పాటు, సోలార్ పంపుసెట్ల ఏర్పాటు, లాంటి మౌలిక సదుపాయాలు కల్పించి.. ఉద్యాన పంటల పనులు చేసి, యూనిట్ల వినియోగపత్రాలను సమర్పించాలని ప్లాన్ చేశారు.

## వచ్చే నెలలో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధులు విడుదల




న్యూఢిల్లీ, : దేశవ్యాప్తంగా సుమారు 10కోట్ల మంది రైతులకు వచ్చే నెలలో భారీ శుభవార్త వినిపించనుంది మోదీ సర్కార్. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన కింద 2025 జూన్ నాటికి రూ. 2,000 అన్నదాతల బ్యాంక్ అకౌంట్లో జమ చేయనుంది. ఈ స్కీమ్ ద్వారా రైతులకు అందుతున్న 20వ విడత ఆర్థిక సహాయం ఇది. చిన్న, సన్నకారు రైతులకు ఆర్థికంగా చేయూతనివ్వడం ఈ స్కీమ్ ముఖ్య ఉద్దేశ్యం. అయితే దీనికి గురించి ప్రభుత్వం ఇంకా కచ్చితమైన తేదీని ప్రకటించకపోయినప్పటికీ జూన్ మొదటి వారంలో ఈ మొత్తం జమ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. చివరి విడత డబ్బు రూ. 2000 ను ప్రధాన మంత్రి మోదీ 2025 ఫిబ్రవరి 24న బీహార్ లోని భాగల్ పూర్ లో జరిగిన ఒక కార్యక్రమంలో రిలీజ్ చేశారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది రైతులకు ఈ ప్రయోజనం చేకూరింది. తర్వాత ఇన్ స్టాల్ మెంట్ అయిన రూ. 2,000 అకౌంట్లో జమ కావాలంటే రైతులు తప్పనిసరిగా తమ ఈ కేవైసీని పూర్తి చేయాలి. పీఎం కిసాన్ అధికారిక వెబ్ సైట్లో కూడా ఈ రూల్ పాటించాలని స్పష్టంగా చెప్పారు. ఈ కేవైసీ పూర్తి చేయనట్లయితే రూ. 2,000 మొత్తం రైతుల అకౌంట్లో జమ కాదు. అంతేకాదు రైతులు తమ భూమి రికార్డులు సరి చూసుకోవాల్సి ఉంటుంది. బ్యాంకు అకౌంట్స్ ఆధార్ కార్డులతో లింక్ అయి ఉన్నాయని నిర్ధారించుకోవాలి. ఈ ముఖ్యమైన పనులు పూర్తవ్వకుంటే రావాల్సిన డబ్బులు అకౌంట్లో ఆగిపోతాయి. రైతులు తమ ఇళ్ల నుంచే ఓటీపీ ఆధారిత పద్ధతిలో సులభంగా ఈ కేవైసీని పూర్తి చేయవచ్చు. హోంపేజీలో కనిపించే ఈ కేవైసీ ఆప్షన్ పై క్లిక్ చేయాలి. తర్వాత ఆధార్ కార్డ్ నెంబర్, అక్కడ కనిపించే సెక్యూరిటీ కోడ్ ఎంటర్ చేయాలి. సెర్చ్ పై క్లిక్ చేసి ఆ తర్వాత ఆధార్ తో లింక్ అయిన మొబైల్ నెంబర్ ఎంటర్ చేయాలి. మొబైల్ కు ఓటీపీ వస్తుంది. దాన్ని అక్కడ ఎంటర్ చేస్తే ఇ కేవైసీ ప్రక్రియ కంప్లీట్ అవుతుంది.

## మన మిత్రలో మరిన్ని సేవలు



విజయవాడ, మే 17,: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో అభివృద్ధి దూసుకుపోతుందని మంత్రి నారా లోకేష్ అభిప్రాయపడ్డారు. రాష్ట్రంలో ఐదు లక్షల మంది యువతకు ఉద్యోగాలు కల్పించడమే ధ్యేయంగా పారిశ్రామిక అభివృద్ధి జరుగుతుందని అన్నారు. మరిన్ని పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా వ్యవస్థలను మరింత బలోపేతం చేయాలని సూచించారు. భారీ పారిశ్రామిక సంస్థలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నారని తెలిపారు. వాళ్లకు కావాల్సిన సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వం సిద్ధంగా ఉందని అధికారులు ఆ దిశగానే చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రస్తుతం ఈ మన మిత్ర యాప్ ద్వారా 317 సేవలు అందుతున్నాయి. దీన్ని మే చివరి నాటికి 400కు పెంచాలని అధికారులకు నారా లోకేష్ సూచించారు. ప్రస్తుతానికి ఈ యాప్‌లో రెవెన్యూ శాఖ పరంగా భూరికార్డులు, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, నివాస ధ్రువీకరణ పత్రం, కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం, మరణ ధ్రువీకరణ పత్రం, జన్మ ధ్రువీకరణ పత్రం, పంట నష్టం అంచనా వివరాలు, భూ మార్పిడికి సంబంధించిన వివరాలు, ఐ పట్టా పాస్‌బుక్‌ల వివరాలు లభిస్తున్నాయిగ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికల వివరాలు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు కోసం దరఖాస్తు, నీటి సరఫరాల, పారిశుద్ధ్యానికి సంబంధించిన ఫిర్యాదులు, గ్రామస్థాయిలో వివిధ పన్నుల చెల్లింపు, భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తుల, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదుల సేవలు లబిస్తాయి. పట్టణ ప్రాంతాల్లో ఆస్తిపన్ను చెల్లింపు, నీటి సరఫరా, మురుగు నీటి నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, భవన నిర్మాణ అనుమతుల కోసం దరఖాస్తు, వ్యాపార లైసెన్స్ కోసం దరఖాస్తు, పారిశుద్ధ్య నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదులు, వీధి దీపాల నిర్వహణకు సంబంధించిన ఫిర్యాదుల సేవలు లభిస్తాయి. విద్యాసంస్థల గురించి సమాచారం, ఉద్యోగాల నోటిఫికేషన్ల సమాచారం, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాల వివరాలు, ఉన్నత విద్యకు సంబంధించిన సమాచారం, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల వివరాలు ఈ మన మిత్ర వాట్సాప్ యాప్‌లో లభిస్తాయి. ప్రభుత్వ ఆసుపత్రుల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వివరాలు, వైద్య శిబిరాల సమాచారం, టీకాల కార్యక్రమాల వివరాలు, ఆరోగ్య పథకాల గురించి సమాచారం, రక్త నిధి కేంద్రాల వివరాలు లభిస్తాయి. ఆర్టీసీ బస్సుల సమయం, టికెట్ బుకింగ్, డ్రైవింగ్ లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన సమాచారం, వాహన పన్ను చెల్లింపుల వివరాలు లభిస్తాయి. వీటితోపాటు పోలీస్ శాఖ ఫిర్యాదు లు, విపత్తు నిర్వహణకు సంబంధించిన సమాచారం, సామాజిక సంక్షేమ పథకాల గురించి సమాచారం, వ్యవసాయ శాఖకు సంబం ధించిన మసాచారం, విద్యుత్ శాఖకు సంబంధించిన ఫిర్యాదులు, చెల్లింపుల వివరాలు ఈ వాట్సాప్ యాప్‌లో లభిస్తాయి.

## అన్నీ పార్టీలు గోదావరి గట్టు రాజకీయాలేనా

కాకినాడ, మే 17,: ఏపీలో ఎక్కడ ఎన్నికలొచ్చినా ఉభయగోదావరి జిల్లాలో నడిచే రాజకీయంపైనే అందరి దృష్టి ఉంటుంది. ఇక్కడ ఎవరు మెజారిటీ సీట్లు సాధిస్తే రాష్ట్రంలో అధికారంలోకి వారే రావడం పరిపాటిగా మారింది. అందుకే మొన్న టిడిపి అయినా, ఆ తర్వాత వైసిపి అయినా, ఇప్పుడు కూటమిలో జనసేన కలిసినా,..ఈ జిల్లాలే టార్గెట్ గా సీట్లు అత్యధికంగా సాధించి అధికారంలోకి వచ్చాయి.అయితే ఇక్కడ గతం ఎంతో ఘన చరిత్ర ఉన్న బీజేపీ..ఇప్పుడు పూర్వ వైభవాన్ని సాధించేందుకు గోదావరి గట్టుపై కాషాయం జండా ఎగరేసేందుకు రాజకీయ వ్యూహాలకు పదును పెట్టిందన్న ప్రచారం ఊపందుకుంది. ఎందుకంటే గోదావరి జిల్లాల్లో వరుసగా కీలక పదవులు ఇస్తూ వస్తున్న బిజెపి అధిష్టానం, పార్టీలో పనిచేసిన సీనియర్ నేతలుగా మాత్రమే కాకుండా ఒక్కో సామాజిక వర్గం నుంచి ఒక్కో నేతను ఎంచుకొని కీలక సామాజిక వర్గాల్లో పట్టు సాధించే దిశగా ఇక్కడ అడుగులు వేస్తోందట.గోదావరి జిల్లాలో ప్రధానంగా కాపు, కమ్మ, క్షత్రియ సామాజిక వర్గాలతో పాటు బీసీ వర్గం కూడా అత్యధికంగా రాజకీయాల్లో ప్రభావితం చేస్తున్నాయి. ఇప్పటికే మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో రాజమండ్రి ఎంపీగా కమ్మ సామాజికవర్గానికి చెందిన దగ్గుబాటి పురందేశ్వరి గెలుపొందడం, ఆ తర్వాత ఆమె పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలిగా ప్రస్తుతం కీలకపాత్ర పోషిస్తున్నారు. అటు మిత్రపక్షమైన టీడీపీలో కూడా ఇదే సామాజిక వర్గం అత్యధికంగా ఉండడంతో బిజెపికి సపోర్ట్ వచ్చినట్లు అయింది.ఆ తర్వాత అనపర్తిలో కూడా బిజెపి జెండాను ఎగురవేసేందుకు రెడ్డి సామాజికవర్గానికి చెందిన నల్లమిల్లి రామకృష్ణారెడ్డిని పార్టీలో చేర్చుకోవడంతో ఆయన గెలిచారు. అటు శ్రీకాకుళం నుంచి ఇటు పల్నాడు వరకు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన ఏకైక ఎమ్మెల్యే నల్లమిల్లినే. ఇక నరసాపురం పార్లమెంట్లో పట్టు సాధించేందుకు బీజేపీ క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన భూపతి రాజు శ్రీనివాస వర్మకు నరసాపురం ఎంపీ సీటిచ్చి, ఆ తర్వాత కేంద్ర మంత్రి పదవి కూడా కట్టబెట్టారు. భీమవరం నుంచి క్షత్రియ సామాజిక వర్గానికి పెద్దపీట వేయడంతో ఆ వర్గం అంతా తొలినుంచి బిజెపివైపే ఉందన్న టాక్ విన్పిస్తోంది.ఇక కీలకమైన కాపు సామాజిక వర్గాన్ని తమ వైపు తిప్పుకునేలా రాజమండ్రికి చెందిన సోము వీర్రాజు వంటి సీనియర్ నేతకు మరోసారి ఎమ్మెల్సీ పదవి ఇచ్చి సీనియారిటీకి పట్టం కట్టింది బీజేపీ. ఇక రాజ్యసభ సీటును పాక సత్యనారాయణకు కట్టబెట్టడంతో గోదావరి జిల్లాలోని బీసీ వర్గాలు ఫుల్ జోష్ లో ఉన్నాయట. పాక సత్యనారాయణ లాంటి మిత్రుడికి న్యాయం చేసేందుకు అటు సోము వీర్రాజు, ఇటు శ్రీనివాస వర్మలు ఇద్దరూ బిజెపి అధిష్టానం వద్ద పావులు కదిపారన్న టాక్ విన్పిస్తోంది.ఇలా కమ్మ, కాపు, క్షత్రియ, రెడ్డి, బిసి సామాజిక వర్గాలకు చెందిన కీలక నేతలకు గోదావరి జిల్లాల నుంచి లోక్ సభ, రాజ్యసభ, కేంద్ర క్యాబినెట్, శాసనసభ, శాసనమండలిలోనూ సముచిత స్థానం కల్పిస్తూ..ఆయా జిల్లాల్లో బీజేపీ బలోపేతానికి పనిచేసేలా చాణిక్యత ప్రదర్శిస్తుందట అధిష్టానం. పొత్తులు ఉన్నా, లేకున్నా రాబోయే రోజుల్లో బిజెపి తనకంటూ ప్రత్యేక ముద్ర వేసుకోవాలని విశ్వ ప్రయత్నం చేస్తుందట.ఇలా బిజెపి లిస్టులో వరుసగా గోదావరి జిల్లాలోని సీనియర్ నేతలకు అదృష్టం దక్కుతుండడంతో నెక్స్ట్ ఎవరు, ఎవరిని ఆ అదృష్టం వరించబోతుందని ఇప్పుడు అందరూ చర్చించుకుంటున్నారట. ఎన్డీఏ కూటమి పొత్తులో ఉన్నప్పటికీ పార్టీ బలోపేతానికి ఖచ్చితమైన ప్రణాళికతో దూసుకెళ్తున్న బిజెపి అధిష్టానం..వరుస పదవులు ఇవ్వడం ద్వారా గోదావరి జిల్లాల్లో బలోపేతం అవుతుందా..? గోదారి గట్టుపై కమలం జెండా ఎగరవేయగలుగుతుందా అనేది పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.

## రాత్రి వేళల్లో.. కలప అక్రమ రవాణా..!



వేపాడ (విజయనగరం) : వేపాడ మండలంలో ఏ విధమైన ప్రభుత్వ అనుమతులు లేకుండా టేకు, మామిడి, తుమ్మ, అకేసియా, నేరేడు చెట్లను నరికి వేసి రాత్రి సమయాల్లో వాహనాలపై తరలించుకుపోతున్నారు. గబ్బిరాజుపేట, కరకవలస, వేపాడ, వీలు పరితి, కడకొండదుంగాడ గ్రామాల నుండి నిత్యము అత్యంత విలువైన కలపను నరికివేసి తరలించి అక్రమార్కులు సొమ్ము చేసుకుంటున్నారు. ప్రభుత్వం నిత్యము మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంచండి అని చెబుతూ మాటలకే పరిమితమయ్యింది తప్ప ఆచరణలో మాత్రం ఇసుమంతైనా కాన రాలేదు. పచ్చదనాన్ని కాపాడడంతోపాటు వన సంరక్షణకు అటవీ శాఖ అధికారులకు వేలాది రూపాయలు వెచ్చించి వేతనాలు ఇచ్చినప్పటికీ, అక్రమార్కులకు అడ్డుకట్టు వేయకుండా వారితో చేతులు కలిపి సొమ్ము చేసుకోవడంలో ముందుంటున్నారని స్థానిక ఆరోపణ. ఎవరైనా చెట్లు నరికి వేస్తున్నారని అధికారులకు సమాచారం ఇస్తే ఆ రోజంతా పరిశీలనకు రాకుండా మరుసటి రోజు వచ్చి ఇక్కడ ఏమీ లేవు అని చేతులు దులుపుకుంటున్నారు. జరుగుతున్న పరిణామంపై గ్రామ రెవెన్యూ అధికారిని వివరణ కోరగా ఈ మధ్యకాలంలో తాము ఎవరికి చెట్లు నరకడానికి అనుమతులు ఇవ్వలేదని చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పరిశీలించి అటవీ అధికారులపైన, అనుమతులు లేకుండా చెట్లు నరికి తరలించిపోతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

## 11వ రోజు..ఇంజనీరింగ్ కార్మికుల నిరవధిక సమ్మె

పెద్దాపురం (కాకినాడ) : తమ సమస్యల పరిష్కారం కోరుతూ.. కాకినాడ జిల్లా పెద్దాపురంలోని మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శనివారంతో 11వ రోజుకు చేరుకుంది. మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో కార్మికులు మున్సిపల్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలవూలలు వేసి పెద్దాపురం పట్టణంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్నా తమకు వేతనాలు పెంచటం లేదన్నారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, తమ సమస్యలు పరిష్కరించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు సుంకర నాగేశ్వరరావు, బోనాల వెంకటరమణ, బాసిన భద్ర రావు, వాకాడ భాస్కరరావు, పూల ప్రశాంత్, బొమ్మన రవికుమార్, ఎస్ కె బషీర్ నాం సూర్య ప్రకాష్, తూతిక సాయి, ఓ సోనియా తదితరులు పాల్గొన్నారు.

## తిరంగా ర్యాలీలో అందరి దృష్టి పవన్ కళ్యాణ్‌పైనే..

# ఆయన చేతిపై ఉన్న టాటూ ఏంటి?



హైదరాబాద్, మే 17:పహల్గాంలో ఉగ్రవాదులు సృష్టించిన అరాచకా నికి భారత సైన్యం ఆపరేషన్ సిందూర్ చేపట్టగా, ఇది విజయవం తమైన నేపథ్యంలో విజయవాడ నగరం దేశభక్తి నినాదాలతో మార్మో గింది. ఏపీ బీజేపీ ఆధ్వర్యంలో భారీ తిరంగా ర్యాలీ జరగగా, ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరితో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొ న్నారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం నుంచి బెంజ్ సర్కిల్ వరకు ఈ భారీ ప్రదర్శన కన్నుల పండువగా సాగింది. అయితే ఇక్కడ అందరి దృష్టి పవన్ కల్యాణ్ చేతిపైనే ఉంది. అందుకు కారణం పవన్ ఎప్పుడు పట్టబొచ్చు పొడిపించుకుంది లేదు. ఆ మధ్య పవన్ చేతిపై త్రిశూలం టాటూ కనిపించింది. త్రిశూలం ఎందుకు వేసుకొన్నారనే విషయం అభిమానుల్లో మరింత ఆసక్తిని రేపింది.కాస్త ఆరా తీస్తే ఆ టాటూ హరిహర వీరమల్లు కోసం వేసుకున్నారని తెలిసింది. ఇక తిరంగా ర్యాలీలో పాల్గొన్న పవన్ చేతిపై కొత్త పచ్చబొట్టు కనిపిం చింది. ఆయన చేతిపై ఉన్న టాటూ స్పెషల్ అట్రాక్షన్ గా అందరి దృష్టిని ఆకర్శించింది. దీనిపై అనేక ఊహాగానాలు వెలువడ్డాయి. ఆ టాటూ వెనుక ఉన్న సీక్రెట్ ఏంటని.. ఆ టాటూకి అర్థం ఏంటని నెటిజన్స్ కామెంట్స్ పెడుతున్నారు. ఓజీ సినిమా కోసమే పవన్ కళ్యాణ్ ఆ టాటూ వేయించుకున్నారని , టాటూ మీనింగ్ కూడా ఓజీనే అని అంటున్నారు. కొద్ది రోజులుగా ఓజీ సినిమా షూటింగ్‌తో పవన్ బిజీగా ఉండగా, తిరంగా ర్యాలీ కోసం సెట్ నుండి డైరెక్ట్‌గా వచ్చేశారని తెలుస్తుంది. పవన్ కళ్యాణ్- సుజీత్ కాంబోలో వస్తున్న ఓజీ చిత్రంపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఈ సినిమా మాఫియా బ్యాక్‌డ్రాప్‌తో రూపొందుతోంది. ఈ చిత్రంపై అంచనాలు భారీ స్థాయిలో ఏర్పడ్డాయి. పవర్‌ఫుల్ యాక్షన్‌తో రాబోతున్న OG సినిమాను ఆర్‌ఆర్‌ఆర్ ప్రొడ్యూసర్ డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై దానయ్య భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్ థమన్ సంగీతాన్ని అందిస్తున్నారు. చిత్రంలో పవన్ కళ్యాణ్ కి జోడీగా ప్రియాంక మోహన్ నటిస్తోంది. అలాగే, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శ్రీయా రెడ్డి సహా ఎంతో మంది కీలక పాత్రల్లో నటిస్తున్నారు.


# రాష్ట్రంలో ఏఐ ఆధారిత క్యాన్సర్ స్క్రీనింగ్

**ముందుస్తు నిర్ధారణే లక్ష్యం**

**మూడు జిల్లాల్లో పైలట్ ప్రాజెక్ట్**

**నోరు, రొమ్ము, గర్భాశయ క్యాన్సర్‌పై ప్రభుత్వం ఫోకస్**

హైదరాబాద్, మే 17: క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం కృత్రిమ మేధస్సు (ఏఐ) ఆధారిత సేవలను వినియోగించాలని వైద్యారోగ్య శాఖ భావిస్తున్నది. ఈ మేరకు ప్రభుత్వానికి నివేదికలు పంపింది. ఏఐ ఆధారిత స్కాన్ ద్వారా హై రిజల్యూషన్ ఇమేజింగ్, కచ్చితమైన ఫలితాలు సాధించాలని ప్రణాళిక రూపొందిస్తున్నది. ఈ స్కాన్‌లో క్యాన్సర్ లక్షణాలను గుర్తించిన తర్వాత ఆ ఫలితాలను నిపుణులైన వైద్యులు, ఆంకాలజిస్టులకు పంపి వ్యాధి నిర్ధారణ చేయనున్నారు. ఇందుకుగాను పైలట్ ప్రాజెక్టులో వచ్చిన ఫలితాలను బట్టి రాష్ట్రంలోని అన్ని మెడికల్ కళాశాలల్లో ఈ అధునాతన సాంకేతికతను తేవాలని ప్రభుత్వం భావిస్తున్నది. ఇందుకు సంబంధించిన సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేసే ప్రక్రియ ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖానలో కొనసాగుతున్నట్టు తెలిసింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో క్యాన్సర్ స్క్రీనింగ్ కోసం డే కేర్ సెంటర్‌లను ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తున్నది. నోరు, రొమ్ము(బ్రెస్ట్ క్యాన్సర్), గర్భాశయ క్యాన్సర్లను గుర్తించేందుకు ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు దేశవ్యాప్తంగా క్యాన్సర్ రోగుల నిర్ధారణలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించాలని రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది.



మెడికల్ సిబ్బందికి ప్రత్యేక శిక్షణ..: రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రక్రియను సమర్థంగా నిర్వహించడానికి ఏఐ ఆధారిత డయాగ్నోస్టిక్స్, విధానాలపై మెడికల్ సిబ్బందికి శిక్షణ ఇవ్వనున్నారు. క్యాన్సర్ లక్షణాలు ఉన్న రోగులను తదుపరి నిర్ధారణ, చికిత్స కోసం ఎంఎన్‌జే క్యాన్సర్ దవాఖానతోపాటు నిమ్స్‌కు రిఫర్ చేయనున్నారు. సిద్దిపేట, సిరిసిల్ల, ఆదిలాబాద్‌లలో కీమోథెరపీని అందుబాటులోకి తేనున్నారు. తద్వారా పేదలకు మరింత సేవలందించేలా చర్యలు చేపట్టనున్నారు. ఆరోగ్యశాఖలో ఏఐని విస్తృతంగా వినియోగించుకోవాలని కేంద్రం భావిస్తున్నందున ఈ ప్రాజెక్టుకు కేంద్రం నుంచి ప్రత్యేక నిధులు కేటాయించనున్నట్టు తెలుస్తున్నది. రాష్ట్రంలో రేడియాలాజిస్ట్‌ల కొరత ఉండటంతో ఏఐ ఆధారిత సాధనాలు వినియోగించుకోవడం ద్వారా ఈ లోటును భర్తీ చేయాలని భావిస్తున్నది.

## వివాహేతర సంబంధం ఉందంటూ భార్యకు విడాకులిస్తే భరణం ఇవ్వాల్సిందే : గుజరాత్ కోర్టు తీర్పు



గుజరాత్ : వివాహేతర సంబంధం ఉందన్న ఆరోపణతో భార్యకు విడాకులిస్తే భరణం చెల్లించాల్సిందేనని గుజరాత్ కోర్టు స్పష్టమైన తీర్పునిచ్చింది. అసలేం జరిగిందంటే.. అహ్మదాబాద్ లోని సబర్మతి ప్రాంతానికి చెందిన వ్యక్తి, గాంధీనగర్ కు చెందిన మహిళను 2006లో వివాహం చేసుకున్నాడు. ఆ తర్వాత వారు అబుదాబిలో కాపురం పెట్టారు. 2012లో వారికి ఒక కుమారుడు పుట్టాడు. ఈ క్రమంలోనే భర్త తనను వేధించాడని, గొడవల కారణంగా భర్తతో ఉండలేక 2016లో తాను ఇండియాకు తిరిగివచ్చానని భార్య కోర్టుకు తెలిపింది. 2017లో సబర్మతి పోలీస్ స్టేషన్‌లో ఆమె తన భర్తపై ఎఫ్ఐఆర్ కూడా దాఖలు చేసింది. గృహ హింస, మహిళల రక్షణ చట్టం కింద ఫిర్యాదు చేసింది. దీంతో భర్త విడాకుల కోసం కోర్టును ఆశ్రయించగా, భార్య అహ్మదాబాద్‌లోని ఫ్యామిలీ కోర్టులో భరణం కావాలని భార్య పిటిషన్ దాఖలు చేసింది. 2023 జనవరి 20వ తేదీన వ్యభిచారం, క్రూరత్వం ప్రాతిపదికన కోర్టు వారిద్దరికీ విడాకులు మంజూరు చేసింది. అయితే అంతకుముందు ఆమెకు, వారి కుమారుడికి కలిపి నెలకు రూ. 40 వేలు భరణం, ఇంటి అద్దె కింద మరో రూ.20 వేలు చెల్లించాలని ఆదేశించింది. అంతేకాకుండా పరిహారం కింద రూ.25 లక్షలు కూడా చెల్లించాలని భర్తను ఆదేశించింది. విచారణ తర్వాత ఆ మహిళ గృహ హింసకు గురైందని గుర్తించింది. అయితే తాను ఏ పనీ లేకుండా ఖాళీగా ఉన్నానని, భరణం చెల్లించుకోలేనని ఆమె భర్త వాదించాడు. కానీ ఆ వాదనను కోర్టు నమ్మలేదు. యూఏఈలో రెండో భార్యతో జీవిస్తున్న వ్యక్తి భరణం తప్పించుకునేందుకే తాను నిరుద్యోగి అని వాదించాడని నిర్ధారించింది. దీంతో భార్యకు భరణం చెల్లించాల్సిందేనని కోర్టు స్పష్టం చేసింది.

## ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు చేస్తున్న అక్రమాలపై నిప్పులు చేరిగిన

# మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు



మంచిర్యాలమంచిర్యాల జిల్లా కేంద్రంలోని మాజీ శాసనసభ్యుడు నడిపల్లి దివాకర్ రావు నివాసం వద్ద ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో మంచిర్యాల మాజీ శాసనసభ్యులు నడిపెల్లి దివాకర్ రావు మాట్లాడుతూ నేను ఎం ఎల్ ఏ గా ఉన్నప్పు డు మంచిర్యాల నియోజకవర్గంలో అభివృద్ధిలో భాగంగా ఎన్నో పనులు జరిగాయి అందులో మంచిర్యాల కి గుండెకాయ లాంటిది మంచిర్యాల-అంతర్గాం బ్రిడ్జి 2018లో ఆనాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 164 కోట్ల రూపాయలతో బ్రిడ్జి మంజూరు చేయడం జరిగింది మంజూరు చేసిన బ్రిడ్జికి టెండర్ ప్రక్రియ స్థల సేకరణ అగ్రిమెంట్ మట్టి పరీక్షలు కూడా పూర్తి కావడం జరిగింది. గత అసెంబ్లీ ఎన్నికల్లో ప్రభుత్వ మారిన తర్వాత మంచిర్యాలలో ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మంచిర్యాల ప్రజల మీద ఉన్న కోపంతో ద్వేషంతో ఈర్ష్యతో ఈ బ్రిడ్జి పూర్తయితే మంచిర్యాల ప్రజలకు ఎంతో ఉపయోగపడు తుంది నాకు పేరు వస్తుంది అని దురాలోచనతో ఆ బ్రిడ్జ్ ను మారుస్తూ ఆ బ్రిడ్జి కి బదులుగా ప్రత్యామ్నాయ రోడ్ గా లక్ష్మీ టాకీస్ నుండి అమరవీరుల స్థూపం నుండి రాళ్ల వాగు నుండి రంగపేట నుండి పాత మంచిర్యాల ఆర్,బి రోడ్డు వరకు ఈ మధ్యకాలంలో మార్చబ డింది.మేము తీసుకొచ్చి నిధులు మార్చడం కాకుండా మేము తెచ్చిన పనులు యధావిధిగా చేసుకుంటూ మంచిర్యాల అభివృద్ధికి నిధులు తేవాల్సిన మీరు తెచ్చే నిధులను పేరు మార్చి దారులు మళ్లించడానికి ప్రజలందరూ గమనిస్తున్నారు అని అన్నారు.అలాగే మంచిర్యాల-అంతర్గాం బ్రిడ్జి ఎంతో ప్రాధాన్యత గల బ్రిడ్జి ఒక్కసారి ఆ బ్రిడ్జి మీద నుండి కరీంనగర్ కి వెళితే 18 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది అని ఎందరో సంతోషపడ్డారు కానీ ప్రతి ఒకరికి ఆ సంతోషం లేకుండా చేసిన ఏకైక వ్యక్తి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఈ బ్రిడ్జి ను పక్కదారి పట్టించి మంచిర్యాల ప్రజలకు అన్యాయం చేసిన వాడిగా చరిత్రలో నిలిచిపోతా వని అన్నారు. మంచిర్యాల ప్రజలకి ఎంతో ప్రాధాన్యత గల ఉపయోగపడే ఈ బ్రిడ్జిని ఈ విధంగా చేయడాన్ని మంచిర్యాల లోని మేధావులు విద్యార్థులు వ్యాపారస్తులు అందరూ ఒకసారి గమనించాలి అని అన్నారు. 2028 లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే మంచిర్యాల ఎగిరేది గులాబీ జెండానే, 2028 ఎన్నికల తర్వాత నూటికి నూరు శాతం మంచిర్యాలకి గుండెకాయ లాంటి మంచిర్యాల-అంతర్గాం బ్రిడ్జిని మళ్లీ ఏదా స్థానంలో నిర్మిస్తామని అన్నారు. అలాగే మహా ప్రస్థానం నిర్మాణంలో ఎన్నో అక్రమాలు చేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు 4 కోట్ల పనికి 11 కోట్ల బిల్లు అదేవిధంగా స్థానిక ఎమ్మెల్యే కి వచ్చిన ఎమ్మెల్యే పదవి బంగారు బాతు లాగా కనిపిస్తుంది మహాప్రస్థానం మొదటగా నాలుగు కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నామని ప్రకటించి తర్వాత దానిని 11 కోట్లగా మార్చడం జరిగింది. మహాప్రస్థానానికి 4 కోట్ల రూపాయల ఖర్చు పెట్టి 11 కోట్ల రూపాయలు దండుకోవడానికి ఎమ్మెల్యే ప్రయత్నం చేస్తున్నారు అందులో భాగంగా ఎలాంటి అనుమతులు లేకుండా డబ్బులు కట్టకుండా మంచిర్యాల గోదావరి నుండి అడ్డగోలుగా ఇసుక మట్టి అక్రమ రవాణా చేసి మహాప్రస్థానంలో పోయడం జరిగింది ఆ మట్టి పోసిన టిప్పర్ల యజమానికి ఇసుక మట్టి బయట అమ్ముకునే విధంగా అతనికి వసతులు కల్పించి ఆ ప్రస్థానంలో ఇసుక మట్టి పోయడం జరిగింది ఇలా చెప్పుకుంటూ పోతే మహాప్రస్థానంలోనే చాలా పెద్ద అవినీతి జరుగుతుందని అర్థమవుతుంది మహాప్రస్థాన నిర్మాణంపై విచారణ జరిపి స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ అండతో అవినీతికి సహకరించిన అధికారులపై పాల్పడిన వ్యక్తులపై తగులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహాప్రస్థానం నిర్మించిన భూదాన్ భూమి కూడా ఒకప్పుడు నేను ( దివాకర్ రావు )2014 లో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అక్రమార్కుల నుండి ఈ భూదాన్ భూమిని కాపాడి ప్రభుత్వానికి అప్పజెప్పిన భూమి అని గుర్తు చేశారు. ఆ భూమిని 8 మంది తలో మూడు ఎకరాల చొప్పున కబ్జా కి కుట్ర చేశారు అని అన్నారుఇప్పుడు మీరు నిర్మించిన స్మశాన వాటికను అక్కడ నిర్మించడం వల్ల దాన్ని చుట్టుప్రక్కల ఉన్న 24 ఎకరాల భూమి నిరుపయోగంగా అయ్యింది ఈ మహాప్రస్థానంలో దాన సంస్కారాలు చేసినప్పుడు అటుగా పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు స్మశాన వాటిక నుండి వచ్చి పొగ మీదగా రాకపోకలు కొనసాగించాలి అదేవిధంగా పుష్కర ఘాటు మీదకు దేవాలయాల మీదకు ఇళ్ళ మీదకు కూడా స్మశాన వాటిక నుండి పొగ వస్తుంది అని అన్నారు..ప్రేమ్ సాగర్ రావు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గోదావరి నది ఒడ్డున కొనుగోలు చేసిన భూమిలో స్మశాన వాటిక నిర్మిస్తే ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉంటుంది కానీ అక్కడ స్మశాన వాటిక నిర్మిస్తే దివాకర్ రావు గారికి పేరు వస్తుందని అక్కస్సుతో అక్కడి భూమిలో నిర్మించలేదు అని అన్నారు. మహాప్రస్థానం నిర్మించే స్థలం ఎవరికి నచ్చలేదు ఆఖరికి భగవంతునికి కూడా ఇష్టం లేదు మంచిర్యాల ప్రజల ఆ ఇష్టంతో నిర్మించే ఆ మహా ప్రస్థానం వద్ద ఒక అమాయ యువకుడు 31-01-2025 రోజున కరెంట్ షాక్ తో మరణిస్తే ఆ విషయాన్ని కూడా బయటకు రాకుండా చేశారు.అలాగే మంచిర్యాల మహాప్రస్థానం ప్రభుత్వ నిర్మాణం కాబట్టి దానిని ప్రభుత్వమే మెయింటైన్ చేయాలి కానీ స్థానిక ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మహాప్రస్థానం మెయింటెనెన్స్ పేరు నెపంతో వ్యాపారస్తుల నుండి కుల సంఘాల నుండి అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు కావున మహానప్రస్థానం మెయింటెనెన్స్ ప్రభుత్వానిది కాబట్టి మంచిర్యాల జిల్లా కలెక్టర్ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఇది ప్రభుత్వ పరంగానే మెయింటైన్ చేయాలని మెయింటైన్ చేస్తున్నట్లు ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమం లో బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు విజిత్ రావు నాయకులు పాల్గొన్నారు.

# ఆత్మనిర్భర్ భారత్ సైనిక శక్తి




భారత సైన్యం ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సిందూర్, పాకిస్థాన్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై ఖచ్చితమైన దాడులతో ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. ఈ ఆపరేషన్ భారత్ యొక్క రక్షణ విధానంలో కొత్త సిద్ధాంతానికి నాంది పలికిందని అమెరికా యుద్ధ నిపుణుడు జాన్ స్పెన్సర్ అభిప్రాయపడ్డారు. ఈ ఆపరేషన్ భారత్ యొక్క సార్వభౌమాధికారం, సైనిక సామర్థ్యం, మరియు ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే దృఢమైన సంకల్పాన్ని ప్రపంచానికి చాటింది.ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం అత్యాధునిక దేశీయ ఆయుధాలను ఉపయోగించి, పాకిస్థాన్‌లోని నాలుగు ఉగ్ర స్థావరాలను లక్ష్యంగా చేసుకొని కచ్చితమైన దాడులు జరిపింది. ఈ దాడులు పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతీకారంగా నిర్వహించబడ్డాయి, దీనిలో 26 మంది పౌరులు మరణించారు. శాటిలైట్ చిత్రాల ద్వారా దాడుల విజయాన్ని భారత సైన్యం ప్రపంచానికి చాటింది, దీనిలో సుమారు 100 మంది ఉగ్రవాదులు హతమైనట్లు నిర్ధారణ అయింది. ఈ ఆపరేషన్‌లో భారత్ యొక్క సైబర్ యుద్ధ సామర్థ్యం మరియు డ్రోన్ దాడులను తిప్పికొట్టే సాంకేతికత కూడా కీలక పాత్ర పోషించాయి. మొదరన్ వార్ ఇన్‌స్టిట్యూట్‌లో అర్బన్ వార్‌ఫేర్ స్టడీస్ చైర్‌గా ఉన్న జాన్ స్పెన్సర్, ఆపరేషన్ సిందూర్‌ను భారత్ యొక్క రణనీతి సంయమనం మరియు దృఢత్వానికి ఉదాహరణగా అభివర్ణించారు. ఈ ఆపరేషన్ ద్వారా భారత్ కొత్త రెడ్‌లైన్‌లను గీసి, వాటిని కఠినంగా అమలు చేసిందని ఆయన పేర్కొన్నారు. ఉగ్రవాద దాడులను యుద్ధం గా పరిగణించి, దానికి తగిన ప్రతీకార చర్యలు తీసుకునే భారత్ యొక్క విధానం ప్రపంచానికి ఒక స్పష్టమైన సందేశాన్ని ఇచ్చిందని ఆయన అభిప్రాయపడ్డారు. అంతేకాక, ఈ ఆపరేషన్‌లో భారత్ ఏ దేశం యొక్క దౌత్య సాయం కోరకుండా, తన సార్వభౌమాధికారాన్ని స్వయంగా కాపాడుకుందని స్పెన్సర్ గుర్తించారు.ఆపరేషన్ సిందూ ర్‌లో భారత్ ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమం ఫలితాలు స్పష్టంగా కనిపించాయి. రక్షణ పరిశోధన మరియు అభివృద్ధి సంస్థ రూపొందిం చిన అత్యాధునిక ఆయుధాలు, డ్రోన్‌లు, సైబర్ యుద్ధ సాంకేతికతలు ఈ ఆపరేషన్‌లో విజయవంతంగా పనిచేశాయి. ఆఖీఆా మాజీ ఛైర్మన్ సతీశ్‌రెడ్డి ప్రకారం, ఈ ఆపరేషన్ భారత్ యొక్క స్వదేశీ సాంకేతికతలో పరిపక్వతను చాటింది. పాకిస్థాన్ డ్రోన్ దాడులను సమర్థంగాతిప్పికొట్టిన భారత సైన్యం, రక్షణ రంగంలో రూ.3 లక్షల కోట్ల బడ్జెట్‌తో మరింత బలోపేతం కానుంది.ఆపరేషన్ సిందూర్ గురించి భారత్ 70 దేశాల దౌత్యాధికారులకు వివరించింది, దీనిలో రక్షణ నిఘా సంస్థ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ రాణా కీలక పాత్ర పోషించారు. ఈ బ్రీఫింగ్ ద్వారా భారత్ తన రక్షణ విధానాన్ని మరియు ఉగ్రవాదానికి వ్యతిరేకంగా తీసుకున్న చర్యలను ప్రపంచ దేశాలకు స్పష్టం చేసింది. ఈ చర్య భారత్ యొక్క రణనీతి స్వయంప్రతిపత్తిని మరియు అంతర్జాతీయ సమాజంలో దాని స్థానాన్ని బలోపేతం చేసింది.ఈ ఆపరేషన్ ఫలితంగా పాకిస్థాన్ ఆర్థికంగా భారీ నష్టాన్ని చవిచూసింది. మూడు రోజుల్లో సుమారు 80 వేల కోట్ల రూపాయల నష్టం జరిగినట్లు అంచనా. పాకిస్థాన్ వైమానిక దళాలు, విమానాశ్రయాల మూసివేత, మరియు సైనిక సమీకరణ ఖర్చులు దాని ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడిని పెంచాయి. రాజకీయంగా కూడా, పాకిస్థాన్ సైనిక మేధావి జనరల్ అసిం మునీర్ అరెస్ట్ పుకార్లు మరియు అంతర్గత అస్థిరత దాని సవాళ్లను మరింత తీవ్రతరం చేశాయి.ఆపరేషన్ సిందూర్ భారత్ యొక్క రక్షణ సామర్థ్యం, స్వయంప్రతిపత్తి, ఉగ్రవాదాన్ని ఎదుర్కొనే దృఢమైన వైఖరిని ప్రపంచానికి చాటింది. జాన్ స్పెన్సర్ విశ్లేషణ ప్రకారం, ఈ ఆపరేషన్ భారత్‌లో కొత్త రక్షణ సిద్ధాంతానికి బీజం వేసింది, ఇది భవిష్యత్తులో ఉగ్రవాద దాడులను యుద్ధంగా పరిగణించి నిర్ణయాత్మకంగా స్పందించేలా చేస్తుంది. ఈ చర్య భారత్ యొక్క సైనిక, దౌత్య, ఆర్థిక శక్తిని ప్రపంచ రాజకీయ వేదికపై మరింత బలోపేతం చేసింది. భారతదేశ వాయు రక్షణ వ్యవస్థ వివిధ వాయు రక్షణ వ్యవస్థల సంక్లిష్ట కలయిక.. ఇజ్రాయెల్ ఐరన్ డోమ్, రష్యా ూ-400 ఇందులో ఒక భాగం మాత్రమే. భారతదేశం స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేసిన రక్షణ వ్యవస్థలు భారతదేశం అభేద్యమైన రక్షణ కోటను నిర్మించడంలో సహాయపడ్డాయి.భారతదేశంలో డ్రోన్ పరిశ్రమ గణనీయంగా అభివృద్ధి చెందుతోంది. ఆపరేషన్ సింధురలో భారతదేశ డ్రోన్ల సామర్థ్యాలు నిరూపించబడ్డాయి. బెంగళూరుకు చెందిన ఆల్ఫా డిజైన్, టాటా అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్, పరాస్ డిఫెన్స్, ఐజీ డ్రోన్స్ మొదలైన కంపెనీలు డ్రోన్ తయారీలో ప్రావీణ్యం కలిగి ఉన్నాయి.550 కి పైగా డ్రోన్ కంపెనీలు ఉన్నాయి. 5,500 కంటే ఎక్కువ మంది డ్రోన్ పైలట్లు ఉన్నారు. 2030 నాటికి భారతదేశాన్ని ప్రపంచ డ్రోన్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకెళ్తోంది.2024-25లో భారత రక్షణ రంగం రికార్డు స్థాయిలో రూ.24,000 కోట్ల ఎగుమతి చేసింది. ఇప్పటివరకు ఇదే అత్యధిక ఎగుమతి. 2029 నాటికి ఎగుమతులను రెట్టింపు చేయడమే లక్ష్యం. 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద రక్షణ ఎగుమతిదారుగా అవతరించడమే లక్ష్యంగా ప్రభుత్వం పెట్టుకుంది.భారతీయ కంపెనీలు ధనుష్ ఆర్టిలరీ గన్ సిస్టమ్, యంఉూ, బాటిల్ ట్యాంక్ అర్జున్, లైట్ స్పెషలిస్ట్ వెహికల్, హై మొబిలిటీ వెహికల్, ఒఅం తేజస్, అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్, లైట్ యుటిలిటీ హెలికాప్టర్, ఆకాష్ మిస్సైల్ సిస్టమ్, వెపన్ లొకేటింగ్ రాడార్, సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ రేడియో వంటి వివిధ రకాల ఆయుధ వ్యవస్థలను అభివృద్ధి చేశాయి. ప్రభుత్వం పరిశోధన-అభివృద్ధి (ఖీడఆ)లో భారీ పెట్టుబడి పెట్టడం, రక్షణ రంగంలోకి ప్రైవేట్ రంగాన్ని బహిరంగంగా ఆహ్వానించడం వల్ల ఈ ఫలితం లభించింది.

## రామవరంలో మొహమ్మద్ ఇబ్రహీం సేవా కార్యక్రమాలు



రామవరం, మే 17 : మానవ సేవే.. మాధవ సేవ అని నమ్మి కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని బూడిదిగడ్డకు చెందిన మొహమ్మద్ 'ఇబ్రహీం ఖిద్మతే ఇన్సానియత్ వెల్ఫేర్ సొసైటీ'ని స్థాపించాడు. ఈ సొసైటీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ ముందుకు సాగుతున్నాడు. వేసవి నేపథ్యంలో రామవరం మాతా శిశు ఆరోగ్య కేంద్రం అలాగే కొత్తగూడెం ప్రధాన ఆస్పత్రిలో రోజుకు 50 కూల్ వాటర్ క్యాన్ల చొప్పున సుమారు రూ.3 వేలు వెచ్చిస్తూ పేషెంట్లకు, వారి సహాయకులకు చల్లని ప్యూరిఫైడ్ నీటిని అందిస్తున్నాడు. ఇందు కోసం నిర్వాహకులను ఏర్పాటు చేసి వారికి రూ.6 వేల చొప్పున జీతాన్ని కూడా అందజేస్తున్నాడు. అంతేకాకుండా ఎవరైనా చనిపోతే ఉచితంగా ఫ్రీజర్ బాక్స్‌తో పాటు, అంబులెన్స్ సౌకర్యం కల్పించనున్నట్లు చెప్పారు. అంబులెన్స్ లో పెట్రోలు, డ్రైవర్ బేటా చెల్లించి ఈ సేవలను ఉచితంగా పొందవచ్చు అని తెలిపారు. తమ వాట్సాప్ గ్రూప్ ద్వారా ఎవరైనా పేదలు వైద్య సాయం కోసం ఎదురుచూస్తున్నట్లైతే వారి వివరాలను గ్రూపులో తెలిపితే ఆర్థిక సహాయాన్ని అందజేస్తామన్నారు. సహాయం కావాలనుకునే వారు 9000578632 నంబర్‌ను సంప్రదించవచ్చు అని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి పైసా ఆశించకుండా ఉచితంగా సేవ చేస్తున్నట్టు ఇబ్రహీం తెలిపాడు.

జననినాదం



# వివాదాల్లో వేములవాడ రాజన్న ఆలయం

వేములవాడ, మే 17,: కోరిన కోర్కెలు తీర్చే కోడె మొక్కుల రాజన్న ఆలయం చుట్టూ రాజకీయ వివాదం మొదలైంది. ఆలయ విస్తరణపై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం కాస్త వేములవాడ బంద్ కు దారి తీసింది. ఆలయాన్ని అభివృద్ధి చేస్తామంటే అభ్యంత రం ఎందుకంటు అధికార పార్టీ విపక్షాలను ప్రశ్నిస్తుంటే.. అసలు సర్కార్ నిర్ణయమే తప్పంటున్నారు అఖిల పక్ష నేతలు. ఇంతకీ వేములవాడ రాజన్న ఆలయంపై నెలకొన్న వివాదం ఏంటి? అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చెప్తుంది? ప్రతిపక్షాలు చేస్తున్నా డిమాండ్ ఏంటి భక్తి, సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే వేములవాడ రాజ రాజేశ్వర స్వామి ఆలయ విస్తరణపై రాష్ట్ర ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. వచ్చే నెల జూన్ 15 నుంచి విస్తరణ పనులను ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. గతేడాది నవంబర్ 20న సీఎం రేవంత్ రెడ్డి ఆలయ విస్తరణ పనులకు శంకుస్థాపన చేయడంతో పాటు 47 కోట్ల రూపాయల నిధులను కూడా మంజురు చేశారు. వేముల వాడ ఆలయ విస్తరణ కోసం 2025-2026 బడ్జెట్ లో దాదాపు 100 కోట్లను కేటాయించారు.శృంగేరి పీఠాధిపతుల పర్యవేక్షణలో ఆలయ విస్తరణ పనులు చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఆలయ విస్తరణ పనులు చేపడితే..భక్తుల దర్శనాలకు ఇబ్బంది కలగకుండా వేములవాడ ఆలయానికి దగ్గర్లో ఉన్న భీమేశ్వరాలయం లో దర్శనాలను కొనసాగించాలని నిర్ణయించడంపై విపక్ష నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. గుడిని మూసేసి విస్తరణ చేపడు తామంటే కుదరదని అఖిల పక్ష నేతలు ఆందోళనలు కొనసాగిస్తుం డడంతో రాజన్న ఆలయం చుట్టూ రాజకీయ వివాదం మొదలైంది. వేములవాడ రాజన్నను నిత్యం వేలాది మంది భక్తులు దర్శిచుకుం టారు. ఇక ప్రత్యేక రోజుల్లో అయితే లక్షలాది మంది భక్తులు బారులు తీరుతుంటారు. ఇలాంటి పరిస్థితుల్లో ఆలయాన్ని మరింతగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. దేవాలయ ప్రధాన గర్భాలయం, మండప భాగాన్ని మెరుగు పరిచి, పురాతన నిర్మాణాలకు ఇబ్బంది కలగకుండా చుట్టూ కొత్త మండపాన్ని నిర్మిస్తారు. పాత నిర్మాణాన్ని అనుసరిస్తూ..కొత్త నిర్మాణంతో ఆలయాన్ని విస్తరిస్తారు. ఆలయంతో పాటు ధర్మగుండం, గుడి చెరువు ఇలా మొత్తం 35 ఎకరాల పరిధిలో నిర్మాణాలు చేపట్టనున్నారు. ఇప్పుడున్న ప్రాకారాల ను విస్తరించడంతో పాటు స్వామి వారి కోనేరు, కళ్యాణకట్ట, కోడె మొక్కులు చెల్లించే దారి, అన్నదాన సత్రం, వసతి గృహాలు ఇలా అన్నీ ఒకే కాంప్లెక్స్ లో ఉండేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. అయితే అన్ని ఒకేసారి కాకుండా దశల వారీగా నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వం భావిస్తోంది.ఆలయ విస్తరణ పనులు దాదాపు ఏడాది పాటు కొనసాగే అవకాశం ఉండడంతో జూన్ నెలలో భీమేశ్వరా లయంలో అభిషేకాలు, అన్నపూజాలు, కోడె మొక్కులు జరిపించేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే పునర్నిర్మాణం పేరిట ఆలయాన్ని మూసి వేయోద్దంటు డిమాండ్ చేస్తున్నారు రాజన్న ఆలయ రక్షణ సమితి నాయకులు. రాజన్న ప్రధాన ఆలయంలోనే భక్తులకు అనుమతించి విస్తరణ పనులు చేపట్టాలని విపక్షాలు కోరుతున్నాయి. అలాగే ఆలయ పరిసర ప్రాంతాల్లో అన్యమత ప్రార్ధనా మందిరాలు లేకుండా చూడాలంటున్నారు బిజెపి నేతలు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు బంద్ కు పిలుపునివ్వడంతో ఆలయ విస్తరణ పనులపై విమర్శలు పెరుగుతున్నాయి. అసలు ఆలయాభివృద్ధికి ఎన్ని కోట్లు నిధులు మంజురయ్యాయెా, ఏ రకమైన డిజైన్లు ఖరారు చేశారో వెల్లడించకుం డా జూన్ 15 నుంచి ఆలయాన్ని మూసి వేస్తామనడంపై బీజేపీ అభ్యంతరాలు వ్యక్తం చేస్తోంది. ఆలయ నిర్మాణానికి తాము వ్యతిరేకం కాదంటున్న బీఆర్ఎస్?భక్తుల మనోభావాలకు భంగం కలిగించే విధంగా ప్రభుత్వం వ్యవహరించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని బీఆర్ఎస్ నేతలు చెప్తున్నారు.ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలయ అభివృద్ధి పనులు చేపడుతుంటే బీజేపీ, బీఆర్ఎస్ నేతలు అడ్డుపడుతున్నారం టూ ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆలయ విస్తరణ పనులు జరిగే సమయంలో స్వామి వారికి నిత్యం జరిగే పూజాకైంకర్యాలన్నీ యధావిధిగానే కొననసాగుతాయాని, ఆలయ మూసివేత ఉండదని స్పష్టం చేస్తున్నారు. రాజన్న ఆలయంలో చేసే పూజలను భీమేశ్వరాలయంలో ఎలా చేస్తారంటూ ప్రతిపక్ష నేతలు ప్రశ్నిస్తున్నారు. గతంలో కాశీ, అయోధ్యలో దర్శనాలకు ఇబ్బంది లేకుండా చూసినట్లుగానే వేములవాడ విస్తరణ పనులు జరగాలని విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఇలా అధికార, ప్రతిపక్ష నేతల మధ్య గుడి అభివృద్ధిపై తలో అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తుండడంతో..రాజన్న ఆలయం చుట్టూ రాజకీయం కొనసాగినట్ల వుతోంది.అతిపెద్ద దేవస్థానంగా గుర్తింపు పొందిన వేములవాడ రాజన్న ఆలయంలో 1979లో జరిగిన పనులే తప్ప మళ్లీ ఇప్పటివ రకు ఒక్క అభివృద్ధి పని కూడా జరగలేదు. రాజన్న ఆలయానికి భక్తుల సంఖ్య పెరగడం, ఆలయం ఇరుకుగా ఉ ండడంతో కొన్నేళ్లుగా భక్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015 జూన్ 18న సీఎం హోదాలో వేములవాడ రాజన్నను దర్శించుకున్న కేసీఆర్.. ప్రతీ బడ్జెట్‌లో 100 కోట్ల చొప్పున మొత్తం 400 కోట్లతో వేములవాడ ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు.ఆ తర్వాత వేములవాడ టెంపుల్ డెవలప్ మెంట్ అథారిటీ-వీటీడీఏని ఏర్పాటు చేశారు. కానీ ఆలయంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టలేదు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఆలయాన్ని విస్తరించాలని నిర్ణయించింది. అయితే విపక్షాల అభ్యంతరాల నేపథ్యంలో ఆలయ విస్తరణ పనులు ఎలా కొనసాగు తాయో అన్న ఉత్కంఠ నెలకొంది. మరి భగవంతునికి..భక్తునికి ఇబ్బంది లేకుండా దర్శనాలు ఎలా జరుగుతాయో అనేది చూడాలి.

## పెద్దమ్మ తల్లి ఆలయానికి 10 వేల రూపాయలు అందజేత



కమాన్ పూర్ మే 17: కమాన్ పూర్ గ్రామపంచాయతీ పరిధిలోని పిల్లి పల్లెలో నూతనంగా నిర్మించిన ముదిరాజుల ఆరాధ్య దైవమైన పెద్దమ్మతల్లి ఆలయానికి 10, 116 రూపాయలను గుండారం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిడుగు శంకర్ శనివారం అందజేశారు. తనవంతుగా పెద్దమ్మ తల్లికి సహాయం చేయడం జరిగిందని శంకర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లి శేఖర్, మబ్బు శంకర్, పిడుగు భీమలింగు, పిట్టల తిరుపతి, పిల్లి రాజు ,చెప్పాల సమ్మయ్య, చొప్పరి సది, పిడుగు స్వామి, చొప్పరి సంతు ,పిట్టల బాలకృష్ణ, చొప్పరి ఓదెలు, పిల్లి మల్లయ్య, పిట్టల సది పిల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయస్వామికి అభిషేకం చేసిన హనుమాన్ దీక్ష పరులు



రామడుగు: రామడుగు మండలం గుండి గ్రామంలో సుమారు 800 సంవత్సరాల క్రితం నాటి పురాతనమైన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత కృష్ణుని దేవాలయంలో బాలాంజనేయ భక్తాంజనేయులకు శనివారం హనుమాన్ దీక్షపరులు పంచామృత భిషేకం చేసి చందనం పూసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గుడి అయ్యగారు వాసు నరేష్ తాజా మాజా ఉపసర్పంచ్ మేడి శ్రీనివాస్ శ్రీరామోజు మాధవాచారి దూలం మహేష్ చిలివేరి రాజు స్వామి మడ్డి హరీష్ కిషోర్ మహదేవ్ దీక్షపరులు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## మలేషియాలో బంగారు పతకం సాధించిన మెట్టు హాసిని

### -మంత్రి క్యాంపు కార్యాలయంలో హాసిని ని ఘనంగా సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



మంథని ప్రతినిధి,మే 17: ఇటీవల మలేషియాలో జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీల్లో మంథని కి చెందిన జపాన్ షిటోరియు కరాటే అకాడమీ విద్యార్థిని మెట్టు హాసిని 66 కేజీలు కథ విభాగంలో బంగారు పతకం, కుమితే విభాగంలో వెండి పతాకం సాధించగా శనివారం మంథని పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో పతకాలు సాధించిన కరాటే విద్యార్థిని మెట్టు హాసిని ని, ఆమెకు కరాటేలో శిక్షణ ఇచ్చిన మాస్టర్ కావేటి సమ్మయ్య ను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గోటికార్ కిషన్ జీ మాట్లాడుతూ మలేషియాలో జరిగిన కరాటే పోటీలలో మెట్టు హాసిని బంగారు వెండి పథకాలు సాధించి మంథని పట్టణానికి పేరు తీసుకువచ్చిందని కొనియాడారు. మరిన్ని అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు.కరాటే శిక్షకుడు కావేటి సమ్మయ్య శిక్షణలో మరింత మంది విద్యార్థులు అంతర్జాతీయ పోటీలలో పథకాలు సాధించాలని అన్నారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిల్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు వీరిని సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అజీమ్ ఖాన్, బండారి ప్రసాద్, మంథని సురేష్, గుండ రాజు,పర్షవేన మోహన్, అజీమ్ ఖాన్, వంగల తిరుమలేష్, గుంటిపల్లి సమ్మయ్య, ఎరుకల మధు, దొరగొర్ల శ్రీనివాస్ యాదవ్, మంథని శ్రీనివాస్, చంద్రు రాయమల్లు, ఊదరి లక్ష్మయ్య, తాళ్లపల్లి సత్యనారాయణ గౌడ్, అక్కపాక సదయ్య, బజార్ మల్లేశం, కొండ మహేందర్, ఐటి పాముల సదానందం తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కుమారునికి స్వాగతం పలికిన యూత్ కాంగ్రెస్ నాయకులు



నర్సంపేట మే 17 నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి కుమారుడు ఆవియుక్త్ రెడ్డి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లి శనివారం స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా శంషాబాద్ రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ లో స్వాగతం పలుకడంతో పాటు శాలువా కప్పి బొకే అందించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### రైల్వే హమాలీల సమస్యలు పరిష్కరించాలని..

## దక్షిణమధ్య రైల్వే జిఎం కు కొలగని శ్రీనివాస్ వినతి



కరీంనగర్ మే 17 కేంద్ర ప్రభుత్వం అమృత భారత స్టేషన్లో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ లో 26 కోట్ల 60 లక్షల రూపాయల నిధులతో చేపట్టిన అభివృద్ధి , రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తయిన సందర్భంగా, ఈనెల 22వ తేదీన భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా న్యూఢిల్లీ నుండి రైల్వే స్టేషన్ ప్రారంభిస్తున్న నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ శనివారం రోజున కరీంనగర్ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక బిజెపిమాజీ కార్పొరేటర్ కో లగని శ్రీనివాస్ రైల్వే జీఎం అరుణ్ కుమార్ జైన్ ను మర్యాదపూర్వకంగా కలిసి, పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ప్రధానంగా రైల్వే హమాలి కార్మిక సంఘం సభ్యుల సమస్యలను జిఎం దృష్టికి కోలగని శ్రీనివాస్ తీసుకువెళ్లారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులు పూర్తిస్థాయిలో పూర్తయ్యాయని , ఈనెల 22న ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించే అమృత్ భారత రైల్వే స్టేషన్ లలో కరీంనగర్ రైల్వే స్టేషన్ ను కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ ప్రారంభిస్తారని తెలిపారు. రైల్వే జీఎం దృష్టికి తీసుకు వెళ్లిన సమస్యలపై సానుకూలంగా స్పందించారని, పరిష్కరిం చడానికి తగిన కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు కోలగని శ్రీనివాస్ తెలిపారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్ వద్ద డ్రైనేజీ సమస్య పరిష్కారం కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కోసం చొరవ తీసుకొని , రెండు కోట్ల నిధులు మంజూరు చేయించి నూతన డ్రైనేజీ నిర్మాణం చేపట్టినందుకు, 35 ఏళ్లుగా పరిష్కారం కానీ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపెట్టిన కేంద్ర మంత్రివర్యులు బండి సంజయ్ కుమార్ కి తీగలగుట్టపల్లి డివిజన్ పక్షాన, చంద్రపూర్ కాలనీ ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

## ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలం

**15 రోజుల్లో పరిష్కారానికి కృషి చేస్తామని హామీ**

**సిపిఎస్ విధానం రద్దు చేయాలి**

**ఈ కుబేర్ వ్యవస్థను తొలగించాలి**

**రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్**




కరీంనగర్ మే 17 : రాష్ట్రంలోని ఉద్యోగుల పెండింగ్ బిల్లులు, రిటైర్మెంట్ బెనిఫిట్లు, సీపీఎస్ రద్దు, హెల్త్ కార్డుల సమస్యలపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని, రాబోయే 15 రోజుల్లో త్రిసభ్య కమిటీ ద్వారా వీలైనంత త్వరగా పరిష్కరించేందుకు కృషి చేస్తామని రాష్ట్ర ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ మారం జగదీశ్వర్ ఆశాభావం వ్యక్తం చేశారు. శనివారం కరీంనగర్‌లోని టీఎన్జీవోల సంఘ భవనంలో కరీంనగర్ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 204 సంఘాలతో కూడిన జేఏసీ తరపున ఉద్యోగుల సమస్యలపై ప్రభుత్వానికి పలుమార్లు నివేదికలు అందజేశామని ఆయన గుర్తు చేశారు. ఈ విషయాన్ని పరిగణనలోకి తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఐఏఎస్ అధికారులతో త్రిసభ్య కమిటీని ఏర్పాటు చేసి నివేదిక కోరారని తెలిపారు. జేఏసీ పక్షాన ఆర్థిక, ఆర్థికేతర సమస్యలను కమిటీకి వివరించామని, వీటన్నింటినీ రాబోయే 15 రోజుల్లో పరిష్కరించేందుకు కమిటీ కృషి చేస్తుందనే నమ్మకం ఉందన్నారు. ఒకటో తారీఖున జీతాలు చెల్లిస్తున్నందుకు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపిన మారం జగదీశ్వర్, ఉద్యోగులకు ఇస్తున్న జీతభత్యాలను బోనస్‌లుగా లేదా అదనపు ప్రయోజనాలుగా పరిగణించరాదని స్పష్టం చేశారు. ప్రతి పైసా ఉద్యోగుల హక్కు అని, ఆ హక్కును కాలరాసే విధంగా మాట్లాడే ప్రజాప్రతినిధుల చర్య సమంజసం కాదన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న ఉద్యోగులను ప్రజల ముందు దోషులుగా నిలబెట్టడం తగదని హితవు పలికారు. ఉద్యోగులను ఆదరించి, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అందించేలా ప్రభుత్వం పెద్దన్న పాత్ర పోషించాలని కోరారు. అలా కాకుండా ఉద్యోగులపై బురద చల్లే ప్రయత్నం చేస్తే వారి అసహనానికి, అసంతృప్తికి ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు. త్రిసభ్య కమిటీ కూడా కాలయాపన చేయకుండా ఉద్యోగుల సమస్యలను త్వరగా పరిష్కరించి వారికి న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కుబేర్ వ్యవస్థను తొలగించాలని ,అలాగే సిపిఎస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర జేఏసీ చైర్మన్‌తో పాటు జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్, కేంద్ర సంఘం నాయకులు నాగుల నరసింహస్వామి, గూడ ప్రభాకర్ రెడ్డి, సర్దార్ హర్మేందర్ సింగ్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు ఒంటెల రవీందర్ రెడ్డి, పట్టణ సంఘం అధ్యక్షులు మారుపాక రాజేష్ భరద్వాజ్, కార్యదర్శి వెలిచాల సుమంత్ రావు, రూరల్ అధ్యక్షులు కోడూరి వాస్తవి గౌడ్, కార్యదర్శి కోమ్మెర శ్రీనివాస్ రెడ్డి, తిమ్మాపూర్ అధ్యక్షులు పోలు కిషన్, 4వ తరగతి ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట రామస్వామి, కార్యదర్శి శంకర్, చొప్పదండి అధ్యక్షులు కామ సతీష్ పటేల్, నాయకులు లవ కుమార్, మల్క రాజేశ్వరరావు, అస్గరుద్దిన్, సబితా నారాయణ, కయ్యం శ్రీనివాస్, బైరి శ్రీనివాస్, జీవన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సినిమా



## ఎన్టీఆర్ నెగెటివ్ షేడ్‌లో వార్-2




:బాలీవుడ్‌లో ఇదివరకు సంచలన విజయం అందుకున్న యాక్షన్ స్పై థ్రిల్లర్ 'వార్'కు సీక్వెల్‌గా రాబోతున్న చిత్రం 'వార్ 2'. 2019లో విడుదలైన మొదటి భాగంలో హృతిక్ రోషన్, టైగర్ ష్రాఫ్ యాక్షన్ సీన్స్‌తో ప్రేక్షకులను మెస్మరైజ్ చేశారు. ఇప్పుడు ఈ సీక్వెల్‌కి మరింత క్రేజీగా రూపొందించడానికి పాన్ ఇండియా స్టార్ ఎన్టీఆర్ రంగంలోకి దిగాడు. ఇది ఎన్టీఆర్‌కి బాలీవుడ్‌లో తొలి చిత్రం కావడంతోనే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రాన్ని 'బ్రహ్మాస్త్ర' వంటి విజువల్ వండర్‌ని తెరపైకి తీసుకొచ్చిన అయాన్ ముఖర్జీ డైరెక్ట్ చేస్తున్నారు. యశ్ రాజ్ ఫిలిమ్స్ నిర్మిస్తున్న ఈ భారీ యాక్షన్ చిత్రానికి సరికొత్త మేకింగ్ కథాంశం ఉండబోతున్నట్లు సమాచారం. ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్ర ఎలా ఉండబోతుందనేది అభిమానుల్లో పెద్ద క్యూరియాసిటీగా మారింది. కొన్ని లీకుల ప్రకారం, ఆయన నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించనున్నారని, అయితే అది పూర్తిగా విలన్ కాదని.. గ్రే షేడ్స్ కలిగిన పవర్‌ఫుల్ క్యారెక్టర్ అని సమాచారం. కొత్త లుక్‌లో ఎన్టీఆర్ స్క్రీన్‌పై ఎలా కనిపిస్తాడన్నదే ఇప్పుడు ప్రధాన చర్చాంశం. ఇక ఈ సినిమాకు సంబంధించి టీజర్ విషయానికి వస్తే.. ఎన్టీఆర్ పుట్టినరోజు మే 20 సందర్భంగా చిత్ర యూనిట్ రిలీజ్ చేయాలనే ప్లాన్‌లో ఉంది.

## రామాయణంలో మండోదరిగా కాజల్ ?




టాలీవుడ్, బాలీవుడ్‌లో తనదైన ముద్ర వేసిన ప్రముఖ నటి కాజల్ అగర్వాల్ పెళ్లి తర్వాత సినిమాలకు గ్యాప్ ఇచ్చిన విషయం తెలిసిందే. అయితే చాలా రోజుల తర్వాత సత్యభామ అంటూ ఇటీ-వల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి హిట్ అందుకుంది. అయితే ఈ భామ తాజాగా మరో బంఫరాఫర్ కొట్టినట్లు- తెలుస్తుంది. బాలీవుడ్ దర్శకుడు నితీష్ తివారి తెరకెక్కిస్తున్న భారీ బడ్జెట్ చిత్రం రామాయ ణలో కాజల్ ఛాన్స్ కొట్టేసినట్లు- తెలుస్తుంది. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం, ఈ సినిమాలో కాజల్ రావణుడి భార్య మండో దరి పాత్రలో కనిపించనున్నారు. నితీష్ తివారి 'రామాయణ' ప్రాజెక్ట్ అనౌన్స్ చేసినప్పటి నుంచి నటీనటుల ఎంపికపై అనేక ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే రాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి ఖరారయ్యారు. ఇప్పుడు మండోదరి పాత్ర కోసం కాజల్ అగర్వా ల్‌ను ఎంపిక చేసినట్లు- వార్తలు వస్తున్నాయి. కాజల్ అగర్వాల్ తన కెరీర్‌లో వైవిధ్యమైన పాత్రలు పోషించారు. ఆమె నటనకు మంచి గుర్తింపు ఉంది. 'మగధీర', 'డార్లింగ్', 'బృందావనం' వంటి తెలుగు చిత్రాలతో పాటు-, 'సింగం', 'స్పెషల్ 26' వంటి హిందీ చిత్రాల్లోనూ ఆమె తన ప్రతిభను చాటు-కున్నారు. ఇప్పుడు 'రామాయణం' వంటి ప్రతిష్టాత్మక చిత్రంలో మండోదరి వంటి బలమైన పాత్రలో ఆమె ఎలా మెప్పిస్తారో చూడాలి. మండోదరి పాత్ర రామాయణంలో ఒక ముఖ్యమైన పాత్ర. రావణుడి పట్టపురాణి గా ఆమె రావణుడికి మంచి సలహాలు ఇస్తూ, ధర్మం వైపు నిలబడే ప్రయత్నంచేస్తుంది. తన భర్త తప్పులను ఎత్తిచూపుతూ, సీతను తిరిగి రాముడికి అప్పగించాలని సూచిస్తుంది. కాబట్టి, ఈ పాత్రకు కాజల్ వంటి అనుభవం ఉన్న నటి అయితే మరింత న్యాయం చేకూరుస్తుందని మేకర్స్ భావిస్తున్నట్లు- సమాచారం. అయితే, ఈ విషయంపై చిత్రబృందం నుంచి ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే, కాజల్ అగర్వాల్ కెరీర్‌లో ఇది ఒక మైలురాయిగా నిలిచిపోతుంది అనడంలో సందేహం లేదు. నితీష్ తివారి 'రామాయణం' మూడు భాగాలుగా తెరకెక్కనున్నట్లు సమాచా రం. ఈ చిత్రం భారతీయ సినిమా చరిత్రలో ఒక ప్రత్యేక స్థానం సంపాదించుకుంటు-ందని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. భారీ తారాగణం, అత్యున్నత సాంకేతికతతో ఈ చిత్రం రూపొందనుంది.

## స్కూల్ రోజులు గుర్తుకొచ్చాయి!



'నిర్మాతలు వరుసగా ఎందుకు సినిమాలు చేస్తారో ఇప్పుడర్థమైంది. ప్రేక్షకుల్ని నవ్వించాలన్నదే వారి లక్ష్యం. ఈ సినిమా షూటింగ్ టైంలో నాకు స్కూల్ రోజుల్లోని వేసవి సెలవులు గుర్తుకొచ్చాయి. మాకు ఎలాగైనా సినిమా చూపించాలని అమ్మ తపన పడేది. థియేటర్‌లో సినిమా చూస్తూ అన్నయ్యతో గొడవపడటం, సినిమా గురించి అదే పనిగా చర్చించుకోవడం.. ఇలాంటి జ్ఞాపకాలను ప్రేక్షకులకు అందించాలనే సంకల్పంతోనే నిర్మాణ సంస్థను స్థాపించాను' అని చెప్పింది అగ్ర కథానాయిక సమంత. ఆమె నిర్మాతగా మారి ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ పతాకంపై నిర్మించిన 'శుభం' చిత్రం ఇటీవలే ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ హారర్ కామెడీ మూవీకి ప్రవీణ్ కండ్రేగుల దర్శకుడు. సక్సెస్‌మీట్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా సమంత మాట్లాడుతూ పై విధంగా స్పందించింది. నిర్మాతగా మారిన తర్వాత సినిమాను చూసే దృష్టికోణం మారిందని, నటిగా ఉన్నప్పుడు సినిమా రివ్యూల్లో తనకు సంబంధించిన విషయాలను ముందుగా చదివేదాన్నని, ఇప్పుడు అందరి గురించి ఆలోచిస్తున్నానని సమంత తెలిపింది. ఈ సినిమా నిర్మాణం విషయంలో మైత్రీ మూవీ మేకర్స్ ఎంతో సపోర్ట్ చేసిందని, టీమ్ అందరి కృషి వల్లే ఇంతటి విజయం సాధ్యమైందని సమంత ఆనందం వ్యక్తం చేసింది.

## అనిల్ రావిపూడి సినిమాలో హీరోయిన్‌గా నయనతార



టాలీవుడ్ అగ్ర కథానాయకుడు చిరంజీవి కొత్త సినిమాను ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇటీవలే 'సంక్రాంతికి వస్తున్నాం'తో బ్లాక్‌బస్టర్ హిట్ అందుకున్న దర్శకుడు అనిల్ రావిపూడితో తన కొత్త ప్రాజెక్ట్‌ను మొదలుపెట్టాడు. మెగా 157 అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ ప్రాజెక్ట్ రాబోతుండగా.. గత ఉగాది పండుగ రోజున పూజా కార్యక్రమాలతో ఈ చిత్రం ప్రారంభమైంది. షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి, చిరంజీవి కుమార్తె సుస్మిత సంయుక్తంగా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. చిరంజీవి ఈ చిత్రంలో తన నిజమైన పేరు శంకర్ వరప్రసాద్ పాత్రలో కనిపించనున్నారు. అయితే ఈ సినిమా షూటింగ్‌కు సంబంధించి తాజాగా ఒక అప్‌డేట్ వైరల్‌గా మారింది. ఈ సినిమాలో కథానాయికగా తమిళ లేడి సూపర్ స్టార్ నయనతార హీరోయిన్‌గా నటించబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే ఈ విషయంపై నయనతారని సంప్రదించగా.. నయన్ కూడా ఒకే చెప్పినట్లు సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఈ సినిమా షూటింగ్‌ను మే 22 నుంచి ప్రారంభించనున్నట్లు సమాచారం. ప్రస్తుతం చిరంజీవి 'విశ్వంభర' సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నారు. ఆ చిత్రం పూర్తయిన వెంటనే అనిల్ రావిపూడి దర్శకత్వంలో కొత్త సినిమా సెట్స్‌పైకి వెళ్లనున్నారు. అలాగే అనిల్ రావిపూడి ప్రస్తుతం ఈ సినిమా సెకండ్ హాఫ్ స్క్రిప్ట్‌ను వైజాగ్‌లో రాస్తున్నారు. ఈ చిత్రంలో చిరంజీవి ద్విపాత్రాభినయం చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రంలో చిరంజీవి నయనతారతో పాటు, క్యాథరీన్ థెరిసా నటించనున్నారని సమాచారం. అలాగే, సీనియర్ నటుడు వెంకటేష్ ఈ సినిమాలో గెస్ట్ రోల్‌లో కనిపించనున్నారని తెలుస్తోంది. సంగీత దర్శకుడు భీమ్స్ సెసిరోలియో ఈ సినిమాకు సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం 2026 సంక్రాంతికి విడుదల కానుంది.

## సీతారామం నటి కారులో దొంగతనం.. విలువైన నగలు అపహరణ



ఈ మధ్య దొంగలు యదేచ్ఛగా దొంగతనాలకి పాల్పడుతున్నారు. ఎంత జాగ్రత్త వహించిన వస్తువులు అపహరణకి గురి అవుతున్నాయి. ఈ క్రమంలో నటి రుక్మిణి విజయ్ కుమార్ కారులో వజ్రపు ఉంగరాలు సహా 23 లక్షల విలువైన వస్తువులు దొంగిలించబడడం జరిగింది. విషయం తెలిసిన వెంటనే పోలీసులకి ఫిర్యాదు చేయగా, కప్పన్ పార్క్ పోలీసులు ప్రధాన నిందితుడిని అరెస్ట్ చేశారు. బెంగళూరులో టాక్సీ డ్రైవర్ గా పనిచేస్తున్న మొహమ్మద్ మస్తాన్ దొంగతనం చేసినట్టు తేలగా, దొంగిలించబడ్డ వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వివరాలలోకి వెళితే మే 11న ఉదయం రుక్మిణి వాకింగ్ కి వెళ్ళినప్పుడు చిన్నస్వామి మైదానం 18వ గేట్ దగ్గర తన కారుని పార్క్ చేసి లోపలికి వెళ్లింది. అప్పుడు కారులో ఖరీదైన హ్యాండ్ బ్యాగ్, పర్స్, రెండు వజ్రపు ఉంగరాలు, రోలెక్స్ వాచ్ లాంటి విలువైన వస్తువులు ఉన్నాయట. అయితే ఆమె కారు పార్క్ చేశాక హడావిడిగా లాక్ వేయకుండానే వెళ్లింది. ఇక దీనిని అవకాశంగా తీసుకున్న టాక్సీ డ్రైవర్ మస్తాన్ కారులోని వస్తువులను దొంగిలించాడు. దాంతో రుక్మిణి కప్పన్ పార్క్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసిన పోలీసులు, సీసీటీవీ ఫుటేజ్, ఇతర ఆధారాలతో నిందితుడిని అరెస్ట్ చేసి దాదాపు 23 లక్షల విలువైన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. అరెస్ట్ అయిన నిందితుడిని కస్టడీకి పంపి దర్యాప్తు చేస్తున్నారు. ఇక పబ్లిక్ ప్లేస్ లలో జాగ్రత్తగా ఉండాలని, విలువైన వస్తువులను ఇంట్లోనే భద్రంగా ఉంచుకోవాలని రుక్మిణికి పలు జాగ్రత్తలు చెబుతున్నారు. రుక్మిణికి తిరిగి 1.5 లక్షల విలువైన బ్రాండెడ్ హ్యాండ్ బ్యాగ్, 75,000 విలువైన డిజైనర్ పర్స్, 10 లక్షల విలువైన డైమండ్ రింగ్, 9 లక్షల విలువైన రోలెక్స్ వాచ్, 3 లక్షల విలువైన మరో డైమండ్ రింగ్ పోలీసులు అందించారు. అందుకు రుక్మిణి వారికి కృతజ్ఞతలు తెలియజేసింది. ఇక రుక్మిణి విషయానికి వస్తే ఆమె కన్నడ సినిమా 'బజరంగి' లో కృష్ణ పాత్రతో మంచి పేరు తెచ్చుకుంది. నృత్యకారిణి అయిన ఆమె కన్నడతో పాటు, తమిళం,తెలుగు, హిందీ సినిమాల్లో కూడా పలు సినిమాలు చేసింది. తెలుగులో సూపర్ హిట్ మూవీ సీతారామం చిత్రంలో కీలక పాత్రలో నటించింది.

## కమల్ హాసన్ 'థగ్ లైఫ్' ట్రైలర్ విడుదల




తమిళ విలక్షణ నటుడు కమల్ హాసన్ నటిస్తున్న తాజా చిత్రం 'థగ్ లైఫ్. రాజ్ కమల్ ఫిల్మ్స్ ఇంటర్నేషనల్, మద్రాస్ టాకీస్ మరియు రెడ్ జెయింట్ మూవీస్ బ్యానర్‌లపై ఈ చిత్రం రూపొందుతుండగా.. ఈ చిత్రానికి లెజెండరీ దర్శకుడు మణిరత్నం దర్శకత్వం వహిస్తున్నారు. సిలంబరసన్ టి.ఆర్., త్రిష, అశోక్ సెల్వన్, ఐశ్వర్య లక్ష్మి, జోజు జార్జ్, అభిరామి మరియు నాజర్ ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా జూన్ 05న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా.. తాజాగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఈ ట్రైలర్ చూస్తుంటే గ్యాంగ్‌స్టర్ డ్రామా తెరకెక్కుతున్నట్లు తెలుస్తుంది. నాయకుడు తర్వాత వీరిద్దరి కాంబోలో ఈ సినిమా వస్తుండటంతో ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి.

Printed,PublishedandOwnedbyJADAVROHIDAS, PrintedatJADAVROHIDAS ,Associate printers,Padmanagar,Asifabad,Dist,Telangana-500001Publishedat,JANANINADAM,H..NO.12-27,Village;Fatkal , Mangi,Mandal;Lingapur,Dist:komaramBheem (Asifabad),State Telangana-505001,Editor:JADAV ROHIDAS RNI No.TELTEL/2023/12314,Cell:9550100197,9490111460.